నవతెలంగాణ
మహబూబ్‌నగర్
సోమవారం | అక్టోబర్ 16, 2023 | www.navatelangana.com

ఉత్తమ గ్రామ సర్పంచిగా లలిత మంజు నాయక్ ఎంపిక

నవ తెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని ఊట కుంట తండా చెందిన గ్రామ సర్పంచ్ లలితా మంజు నాయక్ అభివృద్ధి చేయటంతో ఇంకుడు వ్యక్తిగత మరుగుదొడ్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను ప్రజలకు అందజేస్తూ హరితహారం పలు అభివృద్ధి కార్యక్రమాలను చురుగ్గా చేయటంతో ఈ అవార్డుకు ఎంపిక కావడం తమకే ఎంతో గర్వకారణమని సర్పంచ్ అన్నారు. ఢిల్లీలో మిత్రుడు ఊటుకుంటతండా సర్పంచ్ దేగవత్ లలిత మంజునాయక్ ఉత్తమ గ్రామ సర్పంచ్ నేషనల్ అవార్డు ఆదివారం దేశ రాజధాని ఢిల్లీలో అవార్డును అందుకున్నారు. ఇది బహుజన సాహిత్య అకాడమీ ఢిల్లీ వారు అక్కడి డిల్లీ రాష్ట్ర మంత్రి వీరంజిత్ రవిజీ . నల్లా రాధకృష్ణ అవార్డు అందుకున్నందుకు ప్రత్యేక శుభాకాంక్ష జడ్చర్ల శాసనసభ్యులకు లక్ష్మారెడ్డి గారికి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి బీఫారం అందజేత

నవతెలంగాణ - బాలానగర్




నవంబర్ 30వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు జడ్చర్ల నియోజకవర్గం నుండి బి ఆర్ ఎస్ పార్టీ తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ఆదివారం జడ్చర్ల శాసనసభ్యులు కి బీఫారం అందజేశారు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి బిఆర్ఎస్ పార్టీ తరపున బి ఫారం అందుకోవటంతో జడ్చర్ల నియోజకవర్గంలో ఆయా మండలాల నాయకులు బాణాసంచా పేలుస్తూ స్వీట్లు పంచి పెట్టుకున్నారు. జడ్చర్ల గడ్డ పైన మళ్లీ టిఆర్ఎస్ జండా ఎగురవేస్తారని అత్యధిక మెజార్టీతో లక్ష్మారెడ్డిని గెలిపించుకోవాలని పలువురు నేతలు హర్షం వ్యక్తం చేశారు.


కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు

- 8 మంది అభ్యర్థుల ప్రకటన
- రేపు మాపో ఆరు మందిని ప్రకటించే అవకాశం
- అసమతి వాదుల ఆందోళనలు
- సీనియర్లను కాదని జూనియర్లకు అవకాశం
- ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలే అవకాశం..













నవ తెలంగాణ - మహబూబ్‌నగర్
ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. 40 రోజులుగా కాంగ్రెస్ టికెట్ల ఖరారుపై నెలకొన్న సందిగ్గం తొలిగి పోయింది. నాగర్ కర్నూల్ రాజేష్ రెడ్డి, కల్వకుర్తిలో కాసిరెడ్డి నారాయణరెడ్డి ,అచ్చంపేటలో వంశీకృష్ణ ,గద్వాలలో సరిత తిరుపతయ్య, అలంపూర్లో సంపత్ కుమార్ ,కొల్లాపూర్ లో జూపల్లి కృష్ణారావు, షాదనగర్‌లో వీర్లపల్లి శంకర్ కొడంగల్లో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పేర్లను ప్రకటన చేశారు. ఇంకా జడ్చర్ల మహబూబ్‌నగర్, మక్తల్, దేవరకద్ర ,నారాయణపేట, వనపర్తి నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటన చేయాల్సి ఉంది. శ్రేణుల్లో ఒకవైపు ఉత్సాహం మరోవైపు ఆందోళన నెలకొంది. ఈ ప్రకటనలో అధిక స్థానాలను ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఖరారు చేశారు. ఐదు సంవత్సరాల నుండి పార్టీ బలోపేతానికి పనిచేసిన నాగర్ కర్నూల్ నాగం జనార్ధన్ రెడ్డికి కొల్లాపూర్ జగదీశ్వరరావుకు టికెట్ రాకపోవడంతో అనుచరులు ఆందోళనలో ఉన్నారు. కొన్నిచోట్ల పీసీసీ అధ్యక్షుని దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఫ్లెక్సీలను చించి వేశారు. కల్వకుర్తిలో సైతం కొన్ని సంవత్సరాలు గా సేవలు చేసిన వారిని వదిలి ఇటీవల కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యే కసిరెడ్డికి నారాయణరెడ్డి కి టికెట్ ఇవ్వడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో నిరాశక్యత నెలకొంది. టికెట్ల ఎంపికలో మార్పులు లేకుంటే గెలుపోటములపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయన రాజకీయ నిపుణులు చెబుతున్నారు.

6 పథకాలకు దీటుగా

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఆరు పథకాలతో తమ మ్యానిఫెస్టోను విడుదల చేశారు. కాంగ్రెస్ మహిళలు విద్యార్థులు వ్యవసాయం ఉద్యోగాలకు పెద్దపీట వేసే విధంగా ప్రణాళికలు రచించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోకు దీటుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోను ఆదివారం ప్రకటించారు. జర్నలిస్టులతో పాటు అర్హులన పేదలకు గ్యాస్ సిలిండర్లు 400కే ఇవ్వరు. పేదలకు బీమా సౌకర్యం పింఛన్ల పెంపు వంటివి అందులో చేర్చారు. కాంగ్రెస్‌కు మించి మ్యానిఫెస్టో ప్రకటన చేయడం వల్ల కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగింది.

చేతులు కాల్చుకున్న కాంగ్రెస్

నియోజకవర్గంలో సీనియర్లను వదిలి జూనియర్లకు అవకాశం ఇవ్వడం పట్ల కాంగ్రెస్ పేర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టికెట్ ఇచ్చే ముందు వీరిద్దరిని సమన్వయం చేయకుండా అభ్యర్థుల ప్రకటన చేయడం పట్ల తీవ్ర వ్యతిరేకత నెలకొంది. ఇప్పటికైనా పీసీసీ స్థాయి నాయకులు వచ్చి అభ్యర్థి సీనియర్ నాయకులను కూర్చోబెట్టి మాట్లాడితే సరి. లేకుంటే గెలుపోటములను తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి.

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సర్వేలు చేసి వచ్చిన సమాచారంతో అభ్యర్థులను ఖరారు చేసింది. 40 రోజులుగా కసరత్తు చేసి అభ్యర్థులను ప్రకటించడంతో ఉమ్మడి జిల్లాలో ఇక కాంగ్రెస్ ప్రచారం జోరు అందుకునే అవకాశాలు ఉన్నాయి. కొడంగల్‌తో పాటు 8 మంది అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటన చేయగా బీఆర్ఎస్ అభ్యర్థులకు ఇదే రోజు బీఫాంలో అందజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో విడుదల చేసింది. టికెట్ రాని వారు ఆందోళనకు దిగుతున్నారు. కల్వకుర్తి నాగర్ కర్నూల్ లో అసమతివాదులు ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ జండాలను తగలబెట్టారు. మునుముందు ఇంకా ఎలాంటి పరిణామాలు జరుగుతాయో వేచి చూడాలి.

మరో రెండు రోజుల్లో మిగతా స్థానాలను ప్రకటిస్తామని అధిష్టానం చెపుతుంది. ముఖ్యంగా జడ్చర్ల, మహబూబ్‌నగర్, దేవరకద్ర, వనపర్తి నారాయణపేట, మక్తల్ నియోజకవర్గం అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. బీ ఆర్ఎస్ నాయకులు పై ఉన్న అసంతృప్తిని ప్రచారం చేయడం ద్వారా గద్దెను ఎక్కాల్సిన కాంగ్రెస్ ఆదిలోనే హంసపాదు లాగా మారింది. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నాయకుల మధ్యలో ఉన్న వివాదాలను సద్దుమణిగేల చేయకపోతే కాంగ్రెస్ పుట్టి మునుగడం ఖాయమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం

- జిల్లా డీసీసీ అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లు నర్సింహారెడ్డి అధ్యక్షతన బండమీద పల్లి లోని హైటెక్ కన్వర్షన్ ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్వాల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఎం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ పీ వెంకటేష్, డీసీసీ జనరల్ సెక్రెటరీ సిరాజ్ కాద్రి, జిల్లా ప్రచార కార్యదర్శి సిజే బెనహర్ మాజీ మహిళా అధ్యక్షురాలు బెక్కరీ అనిత కాంగ్రెస్ పార్టీ నేత బురుజు సుధాకర్ రెడ్డి, భీమయ్య యాదవ్, తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీఎంఆర్ మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో ప్రభుత్వ వ్యతిరేక పవనాలు ఇస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎవరి బెదిరింపులకు దౌర్జన్యాలకు భయపడవద్దని వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజలు ఎప్పుడెప్పుడు ఎలక్షన్లు వస్తాయా అని ఎదురుచూస్తున్నారని కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించడానికి తయారుగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 5వేల మంది కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేశారు.

బీఆర్ఎస్ లోకి చేరికలు



నవతెలంగాణ- మిడ్జిల్

ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలలో చేస్తున్న అభివృద్ధిని చూసి మండలంలోని బైరంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 100 మంది యువకులు స్థానిక బీఆర్ఎస్ నేతల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నూతన సభ్యులందరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువకులు ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేర్చాలని పార్టీ అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రాబోవు రోజుల్లో యువకులకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తారని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులను పార్టీ ఎప్పుడు గుర్తిస్తుందని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వండి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పక్షాన పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఆదివారం మహబూబ్ నగర్ ఎదిరే 04 వ. వార్డు లో ఎల్లప్ప. శ్రీనివాసులు. ఆంజనేయులు. రాములు బచ్చన్న. గారల్ల. ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 04 వ.వార్డు ప్రచార కార్యక్రమంలో వచ్చి వార్డులో ఉన్న ఓటర్లకు కాంగ్రెస్ ప్రకటించిన 6.గ్యారెంటీలు ప్రజలకు వివరిస్తూ వచ్చారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడికి 200 యూనిట్లు కరెంటు. ఉచితం అని గుర్తు చేశారు. ప్రతి మహిళకు తెలంగాణ రాష్ట్రంలో బస్సు ప్రయాణం కూడా ఉచితమని మహిళలకు చెప్పారు. ప్రతి గృహిణి కి 2.500 రూ. ప్రతినెల మీ బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందని హామీ ఇచ్చారు. ఇలాంటి పథకాలు కాంగ్రెస్ పార్టీ మాత్రమే అమలు చేస్తుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందంటే నెరవేరుస్తుంది అన్నారు. కనుక మీరందరూ ఈసారి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు 100.రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో: మహబూబ్ నగర్ జిల్లా ప్రచార కార్యదర్శి . బేనహర్. పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్. ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి. జిల్లా ఎస్సీ సెల్ సాయిబాబా. సీనియర్ నాయకులు అమరేంద్ర రాజు. ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎర్రుల నాగరాజు. ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు బండి మల్లేష్. కంచిమి లక్ష్మణ్. ఫాహీం . కుర్వ నరేష్ యాదవ్. ఫాక్రు. రామాంజనేయులు. ఆంజనేయులు. మరియు పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

18న సీఎం సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ -బాలానగర్

ఈనెల 18వ తేదీన జడ్చర్ల గడ్డకు ఎన్నికల ప్రచారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు వస్తున్న దృష్ట్యా గ్రామా ల నుంచి ప్రజలు సీఎం సభకు హాజరు కావాల్సిందిగా గుండేడు గ్రామంలో ఆదివారం జీసిసి చైర్మన్ వాల్యే నాయక్ అన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు చేసిన అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లి కడప గడపకు చెప్పి మళ్ళీ ముఖ్యమంత్రికి పట్టం కట్టాలని అన్నారు. ఆయన వెంట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పి శ్రీనివాసరావు. మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు వెంకట చారి .మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి .నేరెళ్లపల్లి ఎంపిటిసి లింగు నాయక్ పలువురు ఉన్నారు. కేతిరెడ్డిపల్లి. గుండేడ్. నేరేళ్లపల్లి. ఒడిత్యాల వీరన్నపల్లి సూరారం, మోతిఘనపూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు

రాజాపూర్ : ఈనెల 18 వ తేది బుధవారం తెలంగాణ సీఎంకల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మన జడ్చర్ల అభివృద్ధి ప్రధాత డా"చర్లకోలా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జడ్చర్ల నియోజకవర్గంలో జరిగే కేసీఆర్ మహాసభకు విచ్చేస్తున్నారు. కావున కుచ్చర్ కాల్ గ్రామ పంచాయతీ నుంచి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలనీ రాజాపూర్ మండల బీఆర్ఎస్ యువత అధ్యక్షులు బంగారి వెంకటేష్ గారు కుచ్చర్ కాల్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నగేష్ డైరెక్టర్ శ్రీశైలం యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ , జిల్లా ఉప సర్పంచ్ ల ప్రధాన కార్యదర్శి మొగిలి మైపాల్ యువ నాయకులు అభిజ్ఞాన్ సుదర్శన్ శ్రీహరి, ఆంజనేయులు పార్టీ యూత్ వింగ్ నాయకులు విద్యార్థి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



నేటి రాజకీయ నాయకుల విధానాలే విద్యకు నష్టం

- భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలు
- ప్రొఫెసర్ హరగోపాల్
- ఘనంగా ప్రారంభమైన డీటీఎఫ్ రాష్ట్ర మహాసభలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

నేడు రాష్ట్రాన్ని దేశాన్ని పాలిస్తున్న రాజకీయ నాయకుల విధానాలే విద్యకు నష్టం చేస్తున్నాయని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్‌లో మూడు రోజులపాటు జరిగి డిటిఎఫ్ రజితత్వ మహాసభలు సోమయ్య అధ్యక్షతన ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా అమరవీరులకు ఈ మహా సభ ఘనంగా నివాళులర్పించింది. ఈ సందర్భంగా ఆరగోపాల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని ఏమాత్రం పట్టించు కోవడంలేదని ఆరోపించారు. రకరకాల ఉత్సవాల పేరిట అమృత మహోత్సవాలు మొదలు పెట్టారని వారు అన్నారు. వివిధ ఉత్సవాల పేరుతో ప్రజల సమస్యలను ఆలోచింప చేయకుండా మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని వారు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించి బ్రెస్ట్ పట్టిస్తున్నాయని అన్నారు. విద్యారంగంలో బడ్జెట్ను పూర్తిగా తగ్గించి పేద విద్యార్థులకు విద్యను అందని ద్రాక్షగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిటిఎఫ్ ఎప్పటినుంచో పోరాడుతున్న విద్యారంగంలో కామన్ విధానాన్ని తీసుకు రావాలని ప్రభుత్వాలు ఆ రకంగా ఆలోచించాలని కోరారు. ఈ విధానం అమలయితే అన్ని వర్గాల పిల్లలు ఒకచోట చేరి సమానమైన హక్కులతో సమానమైన విద్య అంది అవకాశం ఉందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ వివిధ పార్టీల రాజకీయ నాయకులు సీట్ల కోసం చేస్తున్న హడావిడి చూస్తే భవిష్యత్తు తరాలకు ప్రభుత్వ విద్య ఒక ముఖ్య గానే మిగిలిపోతుందని ఆందోళన వ్యక్తం అవుతుందన్నారు. ఆనాటి రోజులలో దేశం కోసం ప్రాణాలర్పించిన ఉపాధ్యాయులు చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి ప్రభుత్వ విద్యను రక్షించుకోవడానికి ఉపయోగ పడుతుందన్నారు. ఉపాధ్యా యుల ఆలోచన విధానం ప్రజల కోసం సత్యం కోసం శాస్త్రీయంగా ఉండాలని వారు కోరారు. ప్రజా నాయకులు ప్రభుత్వ వ్యవస్థ పై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ ప్రైవేటు కార్పోరేట్ వ్యవస్థను ప్రోత్సహిస్తున్నాయని వారు ఆరోపించారు. వేళలో ఉండే ఫీజు నేడు లక్షల్లో చేరిందని డబ్బు ఉన్నవాడికి ఉన్నత విద్య అందుబాటులోకి వచ్చిందని వారు అన్నారు.నేను నేడు మనదేశంలో పాలిస్తున్న నాయకులు గుజరాత్ రాష్ట్రంలో మతోన్మాదం మహిళలను పిల్లలను రేప్ చేసి జైలుకెళ్లిన వాళ్లను గౌరవిస్తున్న దుస్థితి కొనసాగుతుందని వారు అన్నారు. అనంతరం డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం రూపొందించిన సావనీరును ఆయన ఆవిష్కరించారు. ఈ మహాసభలో డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ వామన్ కుమార్ జిల్లా కార్యదర్శి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



గిరిజనులను చిన్నచూపు చూస్తే సహించం : గిరిజన సంఘం

నవతెలంగాణ - మిడ్జిల్

రాజకీయ పార్టీ నాయకులు గిరిజన నాయకులను చిన్నచూపు చూస్తే సహించమని రాష్ట్రంలో 60 లక్షల మంది గిరిజనులు ఉన్నారని రాజ్యాధికారంలో జనాభాకు తగ్గట్లు రాజకీయ రిజర్వేషన్లు ఉండాలని పాలకులు ప్రభుత్వాలు గిరిజనులను ఆదివాసులను ఓటు బ్యాంకు గానే చూస్తున్నారు తప్ప గిరిజనుల సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వాలు విఫలం చెందాయని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజకుమార్ జాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని గిరిజనుల రాజకీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గిరిజనులపై దాడి చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని గిరిజన మహిళల పైన అత్యా అత్యాచారాలు కొనసాగుతున్న గిరిజన సంఘంలో ఉన్న నాయకులు స్పందించకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ పార్టీలో ఉన్న గిరిజనకు సమస్యలు వస్తే ఏకతాటిపై కొచ్చి ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. కొంతమంది రాజకీయ పార్టీల నాయకులు లంబాడీలు పైన ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని అలాంటి వారికి రాబోవు రోజుల్లో లంబాడీల సత్త ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. ప్రతి గిరిజన బిడ్డలు చదివించాలని చదువుతారనే సమాజంలో మార్పు వస్తుందని తెలిపారు. గిరిజన సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాలను ఓడించాలని గిరిజనులకు అండగా నిలిచే పార్టీలను ఆదరించాలని తెలిపారు. అంతకుముందుకు సేవలాల్ మహారాజు చిత్రపటాలకు పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ రమేష్ గూగుల్, శంకర్ నాయక్, జిల్లా కన్వీనర్ విజయ నాయక్ ,జిల్లా సమన్వయకర్త రమేష్, రెడ్డి నాయక్ జడ్చర్ల నియోజకవర్గం బద్రులాల్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ ,నాను నాయక్, శత్రు నాయక్, నవీన్ నాయక్ , సర్పంచి భాస్కర్ నాయక్ ,సేవలాల్ నాయక్, చందు నాయక్, రవీందర్ నాయక్ , తదితరులు పాల్గొన్నారు.



మ్యానిఫెస్టోపై బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా రాబోయే ఎన్నికల దృష్ట్యా సీఎం కేసీఆర్... అద్భుతమైన మేనిఫెస్టోను ప్రవేశపెట్టారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఇది దేశంలోనే అత్యంత గొప్ప మ్యానిఫెస్టోగా నిలుస్తుందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో విడుదలతో పాటు మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ బీ ఫామ్ అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు పెద్ద ఎత్తున సంబురాలు చేసుకున్నారు. బాణాసంచా పేల్చి మిఠాయిలు తినిపించుకుని నాయకులు, కార్యకర్తలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాలను సాధించడమే కాకుండా... మహబూబ్ నగర్ లో మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ లక్ష ఓట్లకు పైగా మెజారిటీతో ఘన విజయం సాధిస్తారని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్ అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గాన్ని కనీవినీ ఎరుగని విధంగా అభివృద్ధి చేసిన మంత్రి శ్రీనివాస్ గౌడ్ విజయం నల్లేరు మీద నడకేనని మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు పేర్కొన్నారు. సబ్బండ వర్గాల ఆశీర్వాదంతో ముచ్చటగా మూడోసారి మంత్రి శ్రీనివాస్ గౌడ్ చారిత్రాత్మకమైన విజయం సాధిస్తారని జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్ తెలిపారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్, కౌన్సిలర్ కిషోర్, జాజిమొగ్గ నరసింహులు, బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుదీప్ రెడ్డి, నాయకులు రామకృష్ణ, పరమేష్ పాల్గొన్నారు.

మిడ్జిల్ : తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని, బి ఆర్ ఎస్ మ్యానీ పేస్టో చూసి ప్రతిపక్ష నాయకులకు వణుకు పుడుతుందని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన వారిపై టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పథకాలు కాల్చి సంబరాలు సంబరాలు చేశారు. జడ్చర్లలో లక్ష మెజార్టీతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని నాలుగోసారి గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాల్ రెడ్డి, మండల అధ్యక్షులు పాండు వెంకటరెడ్డి జంగారెడ్డి లక్ష్మణ్ పవర్ బంగారు భీమ్ రాజు, విజయ్ నాయక్ తిరుపతి నాయక్, గోపాల్, సురేష్ జగన్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేచంద్రశేఖర రావు విడుదల చేసిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో సంబరాలను రాజాపూర్ ముఖ్య కూడలిలో రాజాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
2
సోమవారం | అక్టోబర్ 16. 2023 | www.navatelangana.com

నేటి ప్రజావాణి రద్దు : కలెక్టర్



నవ తెలంగాణ -వనపర్తి

అధికారులు అందరూ సాధారణ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నందున వనపర్తి జిల్లాలో రేపటి ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ నేడోక ప్రకటనలో తెలిపారు.ఫిర్యాదు దారులు ఈ విషయాన్ని గమనించాలని ప్రజావాణి ఫిర్యాదులలో ఎవరు కలెక్టర్ కార్యాలయానికి రావద్దని కోరారు.

పెబ్బేర్ పెయింటింగ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పెయింటింగ్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా మార్కెట్ యార్డులో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు గుమ్మడం శాంతన్న,అధ్యక్షులు దేవరపల్లివిజయ్ ఉపాధ్యక్షులు గంధం శివ, ప్రధాన కార్యదర్శికేశపాగ నారాయణ, సహాయ కార్యదర్శి పరశురాం, కోశాధికారి మహిమూద్, రాజు, ప్రచార కార్యదర్శి రాజేష్ పెబ్బేర్, కార్యవర్గ సభ్యులు శీను, ఎల్ల స్వామి,విష్ణు, శంకర్, నరసింహ, భాస్కర్, లను ఎన్నుకోవడం జరిగింది, కార్యక్రమంలో పెయింటింగ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మూడోసారి సెట్టింగ్ ఎమ్మెల్యేకు బీఫారం అందజేత



నవతెలంగాణ- ఆత్మకూరు

మండల పరిధిలోని మక్తల్ నియోజకవర్గం నుండి భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మూడోసారి బీఫారం హైదరాబాదులోని తెలంగాణ భవన్ నందు అందుకున్నారు .ఈ సందర్భంగా ఆయన స్థానిక అభిమానులు రామ్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

మనస్తాపంతో పురుగుల మందు తాగి మృతి

నవతెలంగాణ - మదనాపురం

భార్య కాపురానికి రాలేదని మనస్తాపంతో పురుగుల మందు తాగిన యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది.మదనాపురం ఎస్సై మురళి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఈట రాజు 30 సంవత్సరాల యువకుడి భార్య రెండు సంవత్సరాల క్రితం గొడవపడి పుట్టింటికి వెళ్లినట్లు మృతుడి తల్లి చెన్నమ్మ పిర్యాదు మేరకు వెల్లడించారు. సంవత్సరాలు గడిచినా సంసారం కోసం భార్య రాకపోవడంతో మనస్తాపం చెంది విరక్తితో ఈ నెల 4వ తేదీ బుదవారం రోజున పురుగుల మందు తాగాడన్నారు.కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం నాడు మృతి చెందాడని సూచించారు. మృతుడు రాజుకు భార్యతో కూతురు ఉన్నారన్నారు.

ఇంటింటికీ కాంగ్రెస్



నవతెలంగాణ- ఆత్మకూర్

అమరచింత మండలం పరిధిలోని తూక్య నాయక్ తండాలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తిరగబడడం, తరిమికొడదాం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగారు. కాంగ్రెస్ పార్టీ చేయబోయే అంశాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కల్లు గీత సెల్ రాష్ట్ర చైర్మన్ కేసం నాగరాజు గౌడ్,పర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్, మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హనుమంతు నాయక్, మండల ఏస్ సి అధ్యక్షులు ప్రకాశం, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు హరీష్ నాయక్,గ్రామ ఉపాధ్యక్షులు సోమల నాయక్, గోవింద నాయక్ ,జగదీ ష్ నాయక్,వంశీ, కేశవ యాదవ్, పాల్గొన్నారు.

18న చలో కృష్ణవేణి ఫ్యాక్టరీ



నవ తెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో ఆదివారం మార్కెట్ యార్డ్ నందు కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఆత్మకూర్ జోన్ కమిటీ గ్రామ కమిటీల అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా కమిటీ అధ్యక్షులు కే రాజన్న మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా చెరుకు రైతులు గత ఐదు ఆరు సంవత్సరాల నుండి పరిశ్రమ వారి నిర్లక్ష్య కారణంగా చెరుకు మద్దతు ధర విషయంలో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ విషయంలో యాజమాన్యానికి చెరుకు పరిశ్రమను పర్యవేక్షిస్తున్న అధికారులకు ధర విషయంలో రైతుల ఎదుర్కొంటున్న విషయం తెలియజేసిన పరిష్కారం లేదు. ఈ నెల 18వ తేదీ బుధవారం రైతు చెరుకు సంఘం ఆధ్వర్యంలో కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ రైతులు తరలిరావాలని కోరారు. ముఖ్యంగా వేరు పురుగు నష్టపరిహారం ఎకరాకి 35వేలివ్వాలి. కోతలకు సరిపడా లేబర్ ను తెప్పించి ధరలు అదుపులో ఉంచాలన్నారు.అనంతరం నూతన జోన్ కమిటీ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు వాసారెడ్డి, ఆంజనేయులు ,సహాయ కార్యదర్శి నారాయణ, జిరవి, భగవంతు, రంగారెడ్డి, తిరుపతయ్య, అరుణ్ కుమార్, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

మానవత్వం చాటిన సామాజికవేత్త ఎన్ .కృష్ణారెడ్డి

నవతెలంగాణ- పెబ్బేర్

పెబ్బేర్ మండల పరిధి రంగాపూర్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ఎన్ కృష్ణారెడ్డి సంవత్సరమునకు రెండుసార్లు దసరా ఉగాది పండుగలకు వికలాంగులకు వృద్ధులకు నిరుపేద కుటుంబానికి చెందిన వారికి చీరలు దుస్తుల పంపిణీ చేసి మానవత్వం చాటుకుంటున్నారు. ఆయన తన సొంత ఖర్చులతో తీసుకువచ్చిన బట్టలను దసరా కానుకగా 65 మందికి చీరలు దుస్తులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జయంత్ రెడ్డి, ఎరుకల సంఘం అధ్యక్షులు, ఆంజనేయులు కావలి భాస్కర్, బొజ్జన్న ,బాలరాజు, నాగరాజు, వృద్దులు, వికలాంగులు మహిళలు పాల్గొన్నారు.



ఘనంగా ఏపిజె అబ్దుల్ కలాం జయంతి

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఎంబిఎం పార్టీ ఆధ్వర్యంలో శాస్త్రవేత, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ పి జె అబ్దుల్ కలాం 93 వ జయంతి ని ఎంబిఎం పార్టీ కార్యాలయంలో పెబ్బేరు ఎంబిఎం పార్టీ అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్ అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంబిఎం మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం యువతకు మార్గనిర్దేశకుడు జీవితాంతం దేశ ప్రతిష్ట కోసం తపించిన దేశభక్తుడు అబ్దుల్ కలాం ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంబిఎం మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్, జాయింట్ సెక్రటరీ మస్తాన్, అమెర్, ఎంబిఎం నాయకులు అక్బర్, ఆవేజ్ వాసీమ్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథంతో ఆన్‌లైన్ సేవలు

- పేద విద్యార్థులకు 'ఉచితం'
- బస్‌పాస్, స్కాలర్‌షిప్‌కు ఫ్రీగా అప్లై





నవ తెలంగాణ- వనపర్తి

ఇతని అసలు పేరు షరీఫ్. వనపర్తి జిల్లా కేంద్రంలో సోనూ భయ్యాగా అందరికీ సుపరిచితుడు. ఇతను వనపర్తి జిల్లా కేంద్రం పెబ్బేరు రోడ్డు రామాలయం బస్టాప్ దగ్గర టిఎస్ ఆన్‌లైన్ ఫేవరైట్ (గ్రూప్స్ అండ్ పాన్‌కార్డ్ సెంటర్‌ను నడుపుతూ జీవనోపాధి పొందుతున్నాడు. నూతనంగా పాస్‌పోర్టు అప్లికేషన్స్ కూడా చేస్తున్నారు. ప్రతి పేద విద్యార్థికి సహాయం చేకూరే దిశగా జిల్లా కేంద్రంలో ఏ ప్రభుత్వ పాఠశాలలోనైనా సరే 1 నుంచి 10 తరగతి చదివే విద్యార్థులకు ఫ్రీగా బస్‌పాస్ అప్లయ్ సౌకర్యం కలిగిస్తున్నారు. అలాగే తల్లిదండ్రి లేని పేద విద్యార్థులకు ఫ్రీగా స్కాలర్‌షిప్ అప్లై కూడా చేస్తున్నాడు. తక్కువ కాల వ్యవధిలో తనదైన శైలితో పేద విద్యార్థులకు సహాయం చేయాలన్న ఆలోచనకు ఇతనికి సలాం చేయాల్సిందే. ఇలాంటి అవకాశాన్ని పేద ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వినియోగించుకోవాలి.

ఇతని తండ్రి షేక్‌బాలే సోలిపూర్ పాఠశాల ఉపాధ్యాయుడు. తండ్రికి తగ్గ తనకుడిగా సేవలు ఆనందం. తండ్రి షేక్ భాలే ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపారు. అతడి ఆశయాల దిశగా అతని తనయుడు కూడా సహాయం చేయడం చాలా అభినందనీయం. ఇట్టి అవకాశాన్ని విద్యార్థులకు చేకూరే విధంగా ప్రయత్నిస్తానని షరీఫ్ పేద విద్యార్థులకు సహాయం చేయాలని ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నానని చెపాపరు. ఇలాంటి అవకాశాన్ని ప్రతి సంవత్సరం కొనసాగిస్తానని చెబుతున్నారు. ఇది తెలిసిన వనపర్తి ప్రజానీకం సోను భయ్యా నీ సేవలకు సలాం. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి పేద విద్యార్థికీ ఉచితంగా బస్‌పాస్ కోసం అప్లయ్ చేయడం సంతోషదాయకమని, అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు స్కూల్ పిల్లల నుంచి యువత వరకు ఇతను మంచి సుపరిచితుడు. ఎలాంటి జాబ్ మరియు ఇతర అప్లికేషన్స్ అప్లయ్ చేయడంలో దిట్ట అని పేరు పొందాడు. ఇతని దగ్గర పాస్‌పోర్ట్ కోసం అప్లైయ్ మరియు పాన్‌కార్డు కార్యాలయం కూడా కలదు. ఉద్యోగం కోసం కష్టపడి ఉపాధి కోసం శ్రమిస్తూ పేద విద్యార్థులకు సేవ చేయాలన్న ఇతని ఆలోచన ఎంతో మందికి స్పూర్తి. తండ్రి ఆశయాల దిశలో ఇతను చేసే సేవ ఎందరికో సోనూ భాయ్ ఆదర్శం



వనపర్తి ప్రజల ఆశీస్సులతో మరోసారి గెలిచి వస్తా

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవ తెలంగాణ- వనపర్తి

వనపర్తి ప్రజల ఆశీస్సులతో మరోసారి గెలిచి వస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి శాసనసభ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా తెలంగాణ భవన్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ నుంచి ఆదివారం బి ఫారం అందుకున్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ సీఎం కేసీఆర్ కు మంత్రి నిరంజన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వనపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపానని పేర్కొన్నారు. వనపర్తి భవిష్యత్ కు కేసీఆర్ సహకారంతో గట్టి పునాదులు వేశానని తెలిపారు. వనపర్తి ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే ఈ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తానని ఆయన చెప్పారు. ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్, మత్స్య, వ్యవసాయ కళాశాలలను ఏర్పాటు చేశామన్నారు. విశాలమైన రహదారులు, నూతన మార్కెట్, వే సైడ్ మార్కెట్, సమీకృత మార్కెట్, టౌన్ హాల్ , మాతా శిశు ఆరోగ్యకేంద్రం నిర్మాణం, రహదారుల విస్తరణ పట్టణానికి కొత్త శోభ తెచ్చాయని పేర్కొన్నారు. లక్ష ఎకరాలకు పైగా సాగునీరు తీసుకువచ్చామన్నారు. వలసెల్లిన ప్రజలు వెనక్కి వస్తున్నారని గుర్తు చేశారు. సాగునీటి రాకతో పంటలు పుష్కలంగా పండుతున్నాయన్నారు. ఐటీ టవర్ ను వనపర్తికి తలమానికంగా నిర్మిస్తామన్నారు. ఇచ్చిన, ఇవ్వని హామీలు నెరవేర్చానని, ప్రణాళికా బద్ధంగా వనపర్తి అభివృద్ధికి బాటలు వేశానని తెలిపారు. కండ్లకు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి ఓటు వేసి అండగా నిలవాలని ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

వనపర్తిడిపోలో గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్



నవతెలంగాణ -వనపర్తి

వందరోజుల ఆర్టీసీ పండుగ సందర్భంగా వనపర్తి డిపోలో గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ పతాకాన్ని ఆదివారం టిఎస్ఆర్టిసి వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ దసరా, దీపావళి, క్రిస్మస్, సంక్రాంతి పండుగల సందర్భంగా ప్రతి ప్రయాణికున్ని క్షేమంగా గమ్య స్థానాలకు చేర్చుతూ, సంస్థను లాభాల బాట పట్టించాలన్నారు. ఈ వందరోజుల గొప్ప అవకాశాన్ని వినియోగించుకొని సంస్థను మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గత సంవత్సరం రాఖీ పండుగ ఛాలెంజ్ సందర్భంగా జోనల్ లో రెండవ స్థానం రావడం చాలా సంతోషకరం అని అదే స్ఫూర్తితో ఈ 100 రోజుల ఛాలెంజ్లో పనిచేయాలని డిపో మేనేజర్ కోరారు. ఇటీవల శుభపరిణామాలను తెలియజేస్తూ సంస్థను ఉన్నత స్థానంలో నిలిపేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. 'అభీ నహీ తో కభీ నహీ! బస్ బరో! ' అన్నారు. 100 రోజుల గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ దేవేందర్ గౌడ్, టిఐ 3 ఎం కృష్ణయ్య, సాయి రెడ్డి, ఏడీసీలు కె ఎస్ శెట్టి, బిఆర్ శేఖరయ్య, రాములు, కార్మిక నాయకులు జె వి స్వామి, చలపతి రెడ్డి తదితరులు మెకానిక్ లు, డ్రైవర్లు, మహిళా కండక్టర్లు, కండక్టర్లు , సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి

- శివ సాయి యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
- టీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి



నవతెలంగాణ- పెబ్బేరు

భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచదేశాలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆదివారం పెబ్బేరు మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట, చెలిమిల్ల శ్రీ వేణు గోపాల్ స్వామి ఆలయం దగ్గర శివ సాయి యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి హాజరై అక్కడ ఏర్పాటు చేసిన ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారతదేశానికి గుర్తింపు తెచ్చిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిరస్మరణీయుడని ఆయన గుర్తు చేశారు. దేశ రక్షణ కోసం అబ్దుల్ కలాం తన జీవితాన్ని త్యాగం చేసినమహనీయుడని, జీవితమంతా ఇస్రోకు అంకితం చేశారని ఆయన పేర్కొన్నారు. దేశ అత్యున్నత పదవిని చేపట్టినా సామాన్య మానవుడిలా జీవితం గడిపిన మహోన్నత వ్యక్తి కలాం అని ఆయన వివరించారు. శివ సాయి యూత్ సభ్యులు దాదాపుగా 30 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు .ఈ రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన రక్తాన్ని ఆపదలో ఉన్న వారికి ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతోనే కాంగ్రెస్ పార్టీదే అధికారం

- జడ్చర్లలో 50 వేల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాం
- కాంగ్రెస్ పార్టీ పిసిసి కార్యదర్శి అనిరుద్ రెడ్డి



నవతెలంగాణ- మిడ్జిల్

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ ఐకమత్యంతో కలిసి పని చేస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిరుద్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బైరంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి బీఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉండి ప్రజలకు వర్గబెట్టిందేమీ లేదని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు, రాజు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పది లక్షల రూపాయలతో ఆరోగ్యశ్రీ బీమా పథకం మహాలక్ష్మి మహిళలకు 2500 రూపాయలు 500 కే గ్యాస్ సిలిండర్ మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తుందని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రజలను నిండా ముంచిన బి.ఆర్.ఎస్ ప్రభుత్వాని ఓడించాలని పిలుపునిచ్చారు .అబద్దాలు వాగ్దానాలు ఇచ్చి ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రైతు భరోసా ద్వారా ప్రతి సంవత్సరం 15000 రూపాయలు కౌలు రైతుకు 12 వేల రూపాయలు ప్రతి సంవత్సరం వరి పంటకు 500 బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని హామీ ఇచ్చారు. బైరంపల్లి గ్రామంలో దుందుభి నదిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మల్లురవి చెక్ డ్యాములు నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంబడి దుందిబి నదిలో చెక్ డ్యామ్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. 57 సంవత్సరాలు నిండిన అందరికీ ప్రభుత్వము 4000 రూపాయలు పెంచిన అందిస్తుందని ప్రజలకు హామీ ఇచ్చారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని దళిత ముఖ్యమంత్రి చేస్తానని దళిత బంధిస్తానని డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మిస్తామని మాయమాటలు చెప్పి మల్లోసారి ఊర్లలో వచ్చి ఓట్లు అడిగితే టిఆర్ఎస్ నాయకులను తరిమికొట్టాలని తెలిపారు. ఉద్యోగాలు రాక ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విద్యార్థులు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి జడ్చర్ల నియోజకవర్గంలో చాలామంది కార్యకర్తలు టిఆర్ఎస్ ప్రభుత్వ మోసాల చూసి కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని తెలిపారు. ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఏర్పాటు చేస్తామని విద్య వైద్యానికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యతిస్తుందని తెలిపారు. అనంతరం బైరంపల్లి గ్రామము చెందిన రమేష్ రావు ఆధ్వర్యంలో 100 మంది బి.ఆర్.ఎస్, నాయకులు అనిరుద్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గౌస్ రబ్బాని మిడ్జిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్వాల్ రెడ్డి , జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిత్యానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు, ఎంపీటీసీలు మహ్మద్ గౌస్ నర్సింలు మాజీ సర్పంచుల కంచనపల్లి నరసింహ, శ్రీనివాస్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, జంగయ్య, నాయకులు అశోక్ కుమార్, పర్వతాలు, అనిల్ రెడ్డి, కృష్ణయ్య యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ -వనపర్తి

ఖిల్లాఘణపురం మండలం సల్కెలాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి, వార్డు మెంబర్ నర్సింహులు మరియు అంజనేయులు, దేవేందర్, సంపంగి రాములు, మంగనూరు అంజనేయులు తదితరులు బీఆర్ఎస్ లో చేరారు. హైదరాబాద్ లోని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బీఆర్ఎస్ సంబరాలు

నవతెలంగాణ వనపర్తి : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 2023 సాధారణ ఎన్నికల ప్రజారంజక భారత రాష్ట్ర సమితి ఎన్నికల మేనిఫెస్టో విడుదల నేపథ్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున బాణాసంచా పేల్చి బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చరిత్రలో దేశంలో ఎక్కడా లేనివిధంగా మేనిఫెస్టోలో కేసీఆర్ పేర్కొన్న అంశాలు చారిత్రాత్మకమన్నారు. తెలంగాణ భవిష్యత్ కు ఇవి బాటలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

' క్రీడల్లో గెలుపోటములు సహజమే '



నవ తెలంగాణ -రేవల్లి

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని భుజాల అనుజ్ఞ రెడ్డి మరియు గ్రామ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామ యూత్ ఆధ్వర్యంలో, క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం నాగపూర్ క్రికెట్ గ్రౌండ్ లో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ భర్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువత విద్యతోపాటు క్రీడారంగంలో మంచి నైపుణ్యత ఉందన్నారు. గ్రామ స్థాయి క్రీడలో మంచి నైపుణ్యం కనబరిచి జిల్లా, రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. భవిష్యత్తులో ఇలా రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి రేవల్లి మండలానికి మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే లని అన్నారు. ఓడిపోయిన నిరహస్తం పడకూడదు, గెలిచాము అని గర్వపడవద్దు, ఓడిపోయిన ఓటమి వజయానికి నాందిగా భావించాలని పేర్కొన్నారు. టోర్నమెంట్ లో జిల్లా వ్యాప్తంగా 20 టీములు పాల్గొన్నాయి. బుజాల అనుజ్ఞ రెడ్డి ప్రథమ బహుమతిగా రూ/- 20,116 అలాగే సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి ద్వితీయ బహుమతిగా రూ/- 10,116, దొడ్డి శ్రీశైలం షీల్డ్ కప్స్ దాతగా, పశువుల రాంబాబు టెన్నిస్ బాల్స్ దాతలుగా బహుమతులకు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సునీత వెంకటేష్, అజయ్ గౌడ్, తిరుపతయ్య, జమ్ములు, శ్రీశైలం, నాగరాజు, పరుశరాములు, మల్లేష్, హరీష్, లోకేష్,యశ్వంత్,జగదీష్, శ్రీకాంత్ క్రికెట్ యూత్ పాల్గొన్నారు.

అభివృద్ధి వైపే మేమంతా

- నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి



నవతెలంగాణ- పెబ్బేరు

పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పని చేస్తున్న బీఆర్ ఎస్ వైపే మేమంతా అంటూ వివిధ పార్టీల నాయకులు, ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలోకి వస్తున్నారని నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి అన్నారు. ఆదివారం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు నుండి వివిధ పార్టీల నుండి 100 మంది నాయకులు, యువకులు, మహిళలు , ప్రజలు స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ముందుగా వారికి నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర పాలనలో తెలంగాణ రాష్ట్రం ను అభివృద్ధి లో ముందు వరుసలో నిలబెట్టారని ఆయన వివరించారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలో జరిగిన అభివృద్ధి చూసి మేమంతా అభివృద్ధి వైపు ఉండాలని బీఆర్ఎస్ పార్టీ లో చేరుతున్నామని నాయకులు, యువకులు తెలిపారు.

నేడు ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ

కందనూలు : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రజావాణి హాల్లో 16న పీఓలు, ఏపీఓలకు శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2గంటల నుంచి ప్రజావాణి హాల్ లో నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని బిజినెపల్లి, నాగర్‌కర్నూల్, తాడూర్, తెలకపల్లి మండలాలకు సంబంధించిన ప్రిసైడింగ్ ఆఫీసర్లు, సహాయ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. అందువల్ల పై నాలుగు మండలాలకు సంబంధించిన పీఓలు, ఏపీఓలు మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించే శిక్షణ శిబిరానికి హాజరు కావాలని ఆదేశించారు.

సోమవారం ప్రజావాణి రద్దు : కలెక్టర్

కందనూలు : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ హాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదివారం తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమం తిరిగి యథావిధిగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ ఓ ప్రకటనలో కోరారు.

కల్వకుర్తి కాంగ్రెస్ టికెట్ కసిరెడ్డికే దక్కింది..!



కల్వకుర్తి : కల్వకుర్తి కాంగ్రెస్ టికెట్టు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికే దక్కింది. అధికార పార్టీకి రాజీనామా చేసి ఆయన ఇటీవల కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ టికెట్ కోసం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రయత్నించినప్పటికీ ఆయనకు ఇవ్వకుండా అధిష్టానం కసిరెడ్డికి కట్టబెట్టింది. కసిరెడ్డికి టికెట్టు రావడంలో మాజీ ఎమ్మెల్యే, సిడబ్ల్యుసి సభ్యులు వంశీచంద్ రెడ్డి కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. ఉమ్మడి జిల్లాలో మొత్తం 8 నియోజక వర్గాలకు అభ్యర్థులను ప్రకటించగా అందులో కల్వకుర్తి నుంచి కసిరెడ్డికి దక్కింది. ఆయనకు కాంగ్రెస్ టికెట్ రావడంతో కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కసిరెడ్డి నారాయ ణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. విద్యాసంస్థల యాజమానిగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి 2014లో రాజకీయ రంగ ప్రవేశం చేసిన ఆయన 14 అసెంబ్లీ ఎన్నికలలో స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి మంచి ఓట్లు సాధించారు. అనంతరం అధికార పార్టీలో చేరి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉమ్మడి జిల్లా నుంచి గెలుపొందారు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం రెండవసారి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది. 2018 అసెంబ్లీ ఎన్నికలలో టీఆర్ఎస్ టికెట్ కోసం ప్రయత్నించి బంగ పడ్డారు. ఈసారి టిక్కెట్ కోసం తీవ్రస్థాయిలో ప్రయత్నించి టికెట్ రాకపోవడంతో అధికార పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు.

నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ నిల్వలు



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల కేంద్రంలో జాషువా ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఎలాంటి నిబంధనలు పాటించకుండా నిబంధనలకు విరుద్ధంగా గోదాంలో ఉండవలసిన నిండు గ్యాస్ కుండలు ఆఫీసులోనే పదుల సంఖ్యలో నిల్వ చేస్తూ సరఫరా చేస్తున్నారు. సివిల్ సప్లై అధికారుల పర్యవేక్షణ కరువై ఆఫీసులోనే యథేచ్ఛగా నిండుకుండలు సరఫరా చేస్తూ దర్శనమిస్తున్నాయి. గ్యాస్ ఆఫీస్ కు ఆనుకొని మండల బీసీ కాలిని చెందిన ప్రజలు నివసించే నివాసాలు ఉన్నాయి. గ్యాస్ నిండుకుండలు పొరపాటున జరగరాని సంఘటన జరిగితే పెద్ద ముప్పే వాటిల్లే ప్రమాదం ఉంది. నిండుకుండలతో పాటు కాలి కుండలు కూడా ఆఫీసులో నిల్వ చేస్తున్నారు. ఈ నిల్వలపై నవతెలంగాణ పది రోజులుగా పరిశీలన కొనసాగించిన నిండుకుండలు దర్శనమిస్తూనే ఉన్నాయి. అధికారులు, ఏజెన్సీ నిర్లక్ష్యం పట్ల ఏమాత్రం కదలికలు లేకపోయేసరికి ఆదివారం ప్రచురణ లోకి తెరపైకి తీసుకొచ్చింది.

పల్లె వాసికి ఢిల్లీలో జాతీయ ఉత్తమ అవార్డు



ఉప్పునుంతల : ఢిల్లీలో ఆదివారం మహాత్మ జ్యోతిరావు పూలె జాతీయ ఉత్తమ అవార్డు అందుకున్న ఉప్పునుంతల మండలం పిరోట్వన్ పల్లి గ్రామానికి చెందిన రైతు బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి పెబ్బేటి నిరంజన్‌కు వర్షం వ్యక్తం చేస్తూ పలువురు అభినందనలు తెలిపారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పరిశీలకునిగా యాదయ్య గౌడ్



ఊరుకొండ : మండల పరిధిలోని ఉరుకొండ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఈటీగా విధులు నిర్వహిస్తున్న యాదయ్య గౌడ్‌ను ఎంపీక చేసినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట సెంట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఎస్‌జీఎఫ్ అండర్-19 రాష్ట్రస్థాయి కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలు ఈనెల 17 నుంచి 19వరకు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పోటీల పరిశీలకులుగా వ్యాయామ ఉపాధ్యాయులు యాదయ్య గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా యాదయ్య గౌడ్ మాట్లాడుతూ పరిశీలకునిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ రామ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియామకం పట్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు మ్యాకల శ్రీనివాసులు, ప్రసాద్, మల్లయ్య కుమారస్వామి, ప్రకాష్, మోహన్ లాల్, రమేష్, రామన్ గౌడ్,హైమావతి, లలిత, భారతి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

చెక్‌పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలి

◆ అడిషనల్ ఎస్పీ భారత్



ఊరుకొండ : ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో జరగబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఊరుకొండ మండలంలోని ముచ్చర్లపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లాల చెక్ పోస్ట్‌ను ఏఆర్ అడిషనల్ ఎస్పి భారత్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ ఎస్పీ భారత్ మాట్లాడుతూ.. ఎన్నికల నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని చెక్ పోస్ట్ ల వద్ద పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని.. జాగ్రత్తగా తనఖీలు నిర్వహించాలని సూచించారు. మండలంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, చెక్ పోస్ట్ ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. తనిఖీలో సీఐ ఆంజనేయులు, ఎస్సై డి.లెనిన్, పోలీస్ సిబ్బంది వెంకోజి, సైదులు, కృష్ణ, ఏఆర్ సిబ్బంది ఉన్నారు.

అయోమయంలో అధికార పార్టీ నాయకులు

◆ అధికార పార్టీ అభ్యర్థులకు తలనొప్పిగా మారిన దళిత బంధు
◆ ప్రచారానికి వచ్చే ఎమ్మెల్యేలకు చుక్కలు చూపిస్తున్న ప్రజలు





నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్ప ఆశయంతో ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయి. ఆర్థికంగా బలంగా ఉన్నవారికి, అధికార పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లకు మాత్రమే దళిత బంధు పథకం వర్తింపజేశారు. ఈ నేపథ్యంలో అధికార పార్టీ అభ్యర్థులకు అసెంబ్లీ ఎన్నికలవేళ దళిత బంధు పథకం తలనొప్పిగా మారింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాలకు వచ్చే అధికార పార్టీ అభ్యర్థులకు ముఖ్యంగా దళితులు చుక్కలు చూపిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రతిరోజు ఇదే తంతు కొనసాగుతుంది. కల్వకుర్తి, జడ్చర్ల, అచ్చంపేట, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాలలో అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు గ్రామాలకు ప్రచారానికి వెళ్లిన సమయంలో పలుచోట్ల దళితులు వారిని నిలదీశారు. ఆమనగల్లు మండల కేంద్రంలో దళిత బంధు పథకంలో జరిగిన అక్రమాలపై స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను దళితులు అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ఊరుకొండ మండల కేంద్రంలో అయితే గ్రామానికి చెందిన దళితులు అధికార పార్టీ నాయకుల దిష్టిబొమ్మతో గ్రామంలో ఊరేగించి గ్రామ కూడలిలో దిష్టిబొమ్మను దహనం చేసి అధికార పార్టీ నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆర్థికంగా బలంగా ఉన్న వ్యక్తులకు దళిత బంధు పథకం వర్తింపజేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్లు అడగడానికి వస్తే అధికార పార్టీ నాయకుల సంగతి చూస్తామంటూ హెచ్చరించారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి సైతం దళితుల నిరసన సేగ తగిలింది. సంక్షేమ పథకాలు అమలు విషయంలో అధికార పార్టీ నాయకులు, తమ అనుచరులకే లబ్ధి చేకూడంతో ప్రజలలో తిరుగుబాటు మొదలైంది.

-అధికార పార్టీపై ఆగ్రహంతో ఉన్న బీసీలు..

దళిత బంధు పథకంలో ఒక్కొక్కరికి రూ.10లక్షలు ఇచ్చిన ప్రభుత్వం బీసీ బందు పథకం పేరుతో కేవలం లక్ష రూపాయలు ఇవ్వడమేంటని ప్రశ్నిస్తున్నారు. సమాజంలో సగభాగానికి పైగా ఉన్న బీసీలలో అనేక కులాలు దళితుల కంటే అత్యంత వెనుకబడి జీవనం సాగిస్తున్న వారిని పట్టించుకోకుండా కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడమేంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బిసి కులాలకు చెందిన పలువురు అధికార పార్టీపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూడడం లేదని విభజించి పాలించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడుతున్నారు. ఈ అంశం గ్రామస్థాయి వరకు వెళ్లి బీసీలను ఆలోచింపచేస్తుంది.



బీసీ బందులో 10 లక్షలు ఇవ్వాలి..

బీసీ కులాలలో అత్యంత వెనుకబడి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వారిని గుర్తించి బీసీ బంధు ద్వారా వారికి రూ.10లక్షలు ఇవ్వాలి. సమాజంలో సగం భాగానికి పైగా ఉన్న బీసీలను పాలకులు కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుం టున్నారు. బీసీలను నిర్లక్ష్యం చేసిన పార్టీలను చిత్తుగా ఓడిస్తాం.

-రాజేందర్, బీసీ సబ్ ప్లాన్ సాధన తాలూకా అధ్యక్షులు

-సగం ధరకు అమ్మకానికి దళిత బందు ట్రాక్టర్లు, కార్లు..!

రాష్ట్ర ప్రభుత్వం గొప్ప ఆశయంతో ప్రవేశపెట్టిన దళితబంధు పథకం అధికార పార్టీ ప్రజాప్రతినిధుల స్వార్థం వల్ల పక్కదారి పట్టింది. దళిత బంధు పథకంలో లబ్ధిదారుల ఎంపిక సక్రమంగా జరగకపోవడంతో ఆ పథకం నవ్వుల పాలయింది. దళితబంధు పథకంలో కారు లేదంటే ట్రాక్టర్ తీసుకున్న లబ్ధిదారులు సగం ధరకే అమ్ముకుంటున్నారన్న విమర్శలున్నాయి. అచ్చంపేట నియోజక వర్గంలోని చారకొండ మండలాన్ని ప్రభుత్వం దళిత బంధు పథకానికి పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసింది. అక్కడ దాదాపు 1705 యూనిట్లకు గాను దాదాపు రూ.170 కోట్లు ఖర్చు చేసింది. చారకొండ మండలంలోని అన్ని గ్రామాలలో దళిత బందు పథకం వర్తింపజేశారు. అయితే ప్రతి ఇంటికి రెండు నుంచి ఐదు యూనిట్లు మంజూరు చేయడంతో అనేకమంది లబ్దిదారులు సగం ధరకే కారు లేదంటే ట్రాక్టర్ అమ్ముకున్నారని సమాచారం. లబ్ధిదారుల ఎంపికలో సైతం పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చోటు జరిగినట్లు సమాచారం. దళిత బంధు లబ్ధిదా రుని వద్ద కొంత మంది అధికార పార్టీ నాయకులు రెండు నుంచి మూడు లక్షల వరకు మామూళు వసూలు చేసినట్లు ఆరోపణలున్నాయి. దళిత బంధు పథకంలో జరిగిన అవినీతి అక్రమాలపై సీఎం కేసీఆర్ స్వయంగా మీడియా సమావేశంలో వెల్లడించారు. కొంతమంది ఎమ్మెల్యేలు ప్రతి యూనిట్‌కు రెండు నుంచి మూడు లక్షలు తీసుకున్నట్లు నా వద్ద అందరి జాతకం ఉందని సీఎం కేసీఆర్ మీడియా సమావేశంలో చెప్పారు. ప్రతి గ్రామంలో ఇదే పరిస్థితి నెలకొంది అధికార పార్టీ అభ్యర్థులు గ్రామాలకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది.

కల్వకర్తి ప్రజలు సమస్యలతో సతమతం

◆ ఈ ప్రాంత అభివృద్ధి కోసమే రాజకీయ నిర్ణయం





నవతెలంగాణ-కల్వకుర్తి

ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గ అభివృద్ధిని స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పూర్తిగా విస్మరించారని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ, కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే, సీడబ్ల్యుసి సభ్యులు వంశీచంద్‌రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 నుంచి 18 వరకు అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న వంశీచంద్ రెడ్డితో కలిసి కల్వకుర్తి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. 2018 తర్వాత ఎమ్మెల్యేగా ఎన్నికైన జైపాల్ యాదవ్ ఎలాంటి అభివృద్ధి చేయలేదని, కేవలం పైరవీలు మాత్రమే చేశారన్నారు. నియోజకవర్గంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతుంటే ఎమ్మెల్యే వాటిని పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ టికెట్ రావడానికి మాజీ ఎమ్మెల్యే వంశీ చంద్ర రెడ్డి ఎంతో కృషి చేశారని ఆయనకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగుతానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల వల్ల పేద మధ్యతరగతి ప్రజల జీవితాలలో మార్పు వస్తుందన్నారు. నా వ్యక్తిగత స్వార్థం కోసం కాంగ్రెస్‌లో చేరలేదని, ప్రజల అదృష్టం మేరకే పార్టీలో చేరినట్లు చెప్పారు. పార్టీ కోసం కల్వకుర్తి ప్రజల కోసం పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పనిచేస్తానన్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సిడబ్ల్యుసి సభ్యులు వంశీచందర్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన టీఆర్ఎస్ నాయకులు

కల్వకుర్తి మునిసిపాలిటీ పరిధిలోని తిమ్మరాజుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యనారాయణరెడ్డి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. విలేకరుల సమావేశంలో నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు మిరియాల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్, దేవరకొండ వైఎస్ఆర్సీపీ అభ్యర్థిగా రమేష్ నాయక్ దరఖాస్తు



అచ్చంపేట రూరల్ : వైయస్ఆర్సీపీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎల్బీనగర్, దేవరకొండ నియోజకవర్గం నుండి పోటీ చేయుటకు వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిలకు లింగారెడ్డి ఆధ్వర్యంలో దరఖాస్తు సమర్పించినట్లు నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం అయినవోలు గ్రామవాసి పాతావత్ రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్.రాజశేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధి, పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితుండనై రాజకీయాలలోకి అడుగుపెట్టాను. ఆయన వారసురాలిగా షర్మిలమ్మ తెలంగాణలో రాజకీయ ప్రవేశం చేశారు. ఆయన స్ఫూర్తితో ప్రజాసంక్షేమానికి నావంతు కృషి చేస్తానని తెలిపారు. వైయస్.రాజశేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ ఫలాలే షర్మిల గెలుపుకు దోహదపడతాయన్నారు. వైయస్.షర్మిల నాయకత్వంలో తెలంగాణలో పార్టీ అధికారంలోకి రావడం, వైయస్.షర్మిల ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు.

కల్వకుర్తిలో గెలుపు బీఆర్ఎస్‌దే : ఎమ్మెల్యే



కల్వకుర్తి టౌన్ : కల్వకుర్తిలో గెలుపు బీఆర్ఎస్‌దేనని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. ఆదివారం హైదరాబాదులోని తెలంగాణ భవన్‌లో పార్టీ బీఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేసే కల్వకుర్తి గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగరవేయాలని ఆయన కోరారు. మరోసారి కల్వకుర్తిలో కారు పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయనున్న సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు సీఎం కేసీఆర్ మరోసారి అవకాశం కల్పించారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన సీఎంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మాదిగల అభివృద్ధి వర్గీకరణతోనే సాధ్యం

◆ చివరి పార్లమెంటు సమావేశంలో బిల్లు అమలు చేయాలి
◆ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



నవతెలంగాణ- తాడూర్

మాదిగల అభివృద్ధి వర్గీకరణతోనే సాధ్యమని ఈ పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ బిల్లు అమలు చేయాలని మందకృష్ణ మాదిగ అన్నారు మాదిగ విశ్వరూప పాదయాత్రలో భాగంగా తాడూరు మండల పరిధిలోని ఇంద్రకల్ గ్రామానికి చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని చెప్పి చేయలేదని మోసం చేసిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ చివరి సమావేశంలోనైనా పార్లమెంటులో బిల్లు పెట్టి మాదిగలకు న్యాయం చేయాలని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ వర్గీకరణ అంశంపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశి ఒత్తిడి తేవాలని అన్నారు ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో వర్గీకరణ అమలు చేసే పార్టీలకే మా మద్దతు ఉంటుందని ఇకనుంచి మాదిగలను బరువు మోసం చేయలేరని మా సత్తా ఏంటో చూపిస్తామని రాజకీయ పార్టీలను హెచ్చరించారు వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి అమలు చేసి మా విశ్వాసనీయతను ప్రదర్శిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కోళ్ల శివ మాదిగ మహిళా జాతీయ అధ్యక్షురాలు లలిత మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గూట విజయ్ మస్తాన్ మాదిగ మంద కాసిం మాదిగ నరసింహ మాదిగ ఎర్రోళ్ల రాజు పరశురాములు సీనియర్ నాయకులు కొత్తపల్లి వెంకటయ్య కొత్త శ్రీనివాసులు తోపాటు తదితరులు పాల్గొన్నారు

ఆపదలో ఉన్నవారికి అండగా కాంగ్రెస్

◆ బాధిత కుటుంబానికి 20వేల ఆర్థిక సాయం



ఊరుకొండ : ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని జకినాలపల్లి గ్రామానికి చెందిన ఎండీ.ఖాజా మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం విషయం తెలుసుకున్న ప్రధాన కార్యదర్శి జననేత జనంపల్లి అనిరుధ్ రెడ్డి రూ.10వేలు, మాదారం సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి రూ.5వేలు, జకినాలపల్లి కాంగ్రెస్ అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి రూ.5వేలు, మొత్తం రూ.20వెలు బాధిత కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోలే చంద్రయ్య, రాములు, మల్లేష్, లింగం, తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ దేవత జాతరకు పెరిగిన భక్తులు

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని నాయనోనిపల్లి శివారులో వెలసిన నాయనోనిపల్లి మైసమ్మ దేవత జాతరకు ఆదివారం భక్తుల ప్రతి పెరిగింది. గత మూడు నెలలుగా మైసమ్మ దేవతకు భక్తుల రద్దీ తగ్గింది. ప్రతి ఆదివారం జరిగే మైసమ్మ దేవత జాతరకు నాగర్‌కర్నూల్, వనపర్తి, అచ్చంపేట, జోగులాంబ గద్వాల, మహబూబ్‌నగర్ నుంచే కాక హైదరాబాద్, ఆంధ్రాలోని రాయలసీమ జిల్లాలలోని ఆత్మకూర్, కర్నూల్ నుంచి భక్తులు వచ్చి మైసమ్మ దేవత జాతరకు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ఈ వారం భక్తుల రద్దీ పెరగడంతో ఉండి ఆదాయం రూ.60వేల వచ్చిందని, 70వేల మంది మైసమ్మ దేవతను దర్శించుకుని మొక్కులు తీసుకున్నారని ఆలయ ఈవో రంగారావు తెలిపారు.

బాల త్రిపుర సుందరి అలంకరణలో అమ్మవారు

వెల్దండ : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో నవరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వెల్దండ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవార్ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన ఉత్సవాలలో మొదటిరోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి అలంకరణలో దర్శనమిచ్చారు. ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ భూపతిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు పూరి వజ్రాలింగం, పూరి ఎర్ర వజ్ర లింగం, ఉప్పు ఆంజనేయులు, మిరియాల రాజయ్య, పూరి రమేష్, పూరి శివ, జూలూరి కుమారస్వామి, బికుమాండ్ల శ్రీనివాస్, బిక్మాండ్ల రాజు, ఉత్సవ్ కమిటీ అధ్యక్షులు జూలూరు సైదులు, ప్రధాన కార్యదర్శి పాలాది సంతోష్, కోశాధికారి పూరి అనిల్, పాల్గొన్నారు.

సౌత్‌జోన్ జూనియర్ జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కందనూలు క్రీడాకారులు ఎంపిక

కందనూలు : గత నెల 30, ఈనెల 1వ తేదీల్లో రెండు రోజులపాటు కరీంనగర్‌లోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో జరిగిన సౌత్‌జోన్ జూనియర్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో కందనూలు జిల్లాకు చెందిన 11మంది క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన చేసి సౌత్‌జోన్ జూనియర్ జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15, 16, 17తేదీల్లో హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో జరగబోయే జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించి మన జిల్లాకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. సౌత్‌జోన్ జూనియర్ జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా నుంచి 11మంది క్రీడాకారులు ఎంపికవడం పట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మి, బిక్షపతి, కోశాధికారి విజయ్ కుమార్ సంయుక్త కార్యదర్శులు పరశురాం, అంజయ్య, కొర్ర రాములు, సభ్యులు శివకు మార్, శ్రీకాంత్ శేఖర్, హైమావతి, విష్ణు, క్రీడాకారుల తల్లిదండ్రులు, మాజీ క్రీడా కారులు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో నాగర్‌కర్నూల్ డిస్టిక్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, పరశురాం, సభ్యులు కుర్ర రాములు, కోళ్ల శివకుమార్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



జాతీయస్థాయి 67వ స్కూల్ గేమ్స్ ఖోఖో క్రీడలకు నాగర్‌కర్నూల్ జిల్లా విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-కందనూలు

వనపర్తి జిల్లా ఘణపురం మండలం సోలిపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన 67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 ఖోఖో క్రీడల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తరపున పాల్గొని ప్రదర్శన కనబరిచి, హైదరాబాద్ జిల్లా జట్టును ఓడించి మొదటి బహుమతి సాధించి జాతీయ ఖోఖో జట్టుకు నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు హేమలత, శ్రావణిలు ఎంపికయ్యారని నాగర్‌కర్నూల్ జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి పాండు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జార్ఖండ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో 67వ స్కూల్ గేమ్ ద్వారా నిర్వహించిన వివిధ క్రీడల్లో నాగర్‌కర్నూల్ జిల్లా విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని ఆయన తెలిపారు. విద్యార్థులు హేమలత, శ్రావణిలు ఎంపిక కావడం వల్ల విద్యార్థులను డీఈఓ గోవిందరాజులు ఎస్‌జీఫ్ సెక్రటరీ పాండు, ఎస్‌పీసీ కార్యదర్శి ప్రసాద్ గౌడ్, వెంకటయ్య, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ప్రకాష్, సమ రమేష్, పురం రమేష్, కృష్ణ అభినందించారు. క్రీడాకారులను తయారుచేసి జాతీయస్థాయికి ఎంపిక అయ్యేటట్లు చేసిన పాఠశాల పీఈటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్ కార్యదర్శి పాండు, ప్రసాద్ గౌడ్ వెంకటయ్య వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎన్నికల మేనిఫెస్టో విడుదల

- బీ- ఫామ్ అందజేత
- బీఆర్ఎస్ నాయకుల సంబురాలు
- మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి



నవతెలంగాణ - తెలకపల్లి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం బీ ఆర్ ఎస్ పార్టీ ప్రజా ఆకర్షణ పథకాల ఎన్నికల మేనిఫెస్టోను విడుదల అదేవిధంగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే బీ ఫామ్ ఇచ్చిన సందర్భంగా మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి తో పాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, టౌన్ అధ్యక్షులు బీ. సత్యం వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మర్రికి బీ-ఫామ్ అందజేత



నవతెలంగాణ - తిమ్మాజిపేట

సీఎం కేసీఆర్ తెలంగాణ భవన్ లో ఆదివారం బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల చేయడం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తిమ్మాజిపేటలోని అంబేద్కర్ విగ్రహం చేరుకొని అక్కడ పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు జోగు ప్రదీప్, ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల చేశారని, అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా హామీలు ఇచ్చారని తెలిపారు. 9 ఏళ్ల పాలనలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి నాగర్కర్నూల్ నియోజకవర్గం అభి వృద్ధికి నిరంతరం కృషి చేసిన మర్రి జనార్దన్ రెడ్డికి సీఎం కేసీఆర్ బీ -ఫారం ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ మండల అధ్యక్షుడు స్వామి మార్కెట్ డైరెక్టర్లు హుసేని, కొత్త వెంకటేష్, సర్పంచ్ సత్యం ఉపసర్పంచ్ ఇబ్రహీం నాయకులు నర్సిరెడ్డి, తారాసింగ్, కాళ్ల రాజు ప్రశాంత్ శివ మాజీ ఎంపీటీసీ హనుమంతు నాయక్ ఆయా గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గువ్వలకు బీ- ఫామ్ అందజేత

నాయకులు సంబురాలు



ఉప్పునుంతల : అచ్చంపేట నియోజకవర్గంనికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజుకు బీ ఫామ్ ఇచ్చిన సందర్భంగా, బీఆర్ఎస్ మేనిఫెస్టోను సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించిన సందర్భంగా ఆదివారం ఉప్పునుంతల మండల కేంద్రంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బాణసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు.

సంక్షేమ పథకాలే..అధికారంలోకి తెస్తాయి

- మండల అధ్యక్షుడు యారా రమేష్



తాడూర్ : బీఆర్ఎస్ సంక్షేమ పథకాలే మళ్లీ అభివృద్ధి పథంలోకి నడిపిస్తాయని ఆ పార్టీ మండల అధ్యక్షుడు యారా రమేష్ అన్నారు . ఆదివారం తాడూరు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్దన్ రెడ్డికి బీ- ఫాం సర్టిఫికెట్ ఇచ్చినందుకు పెద్ద ఎత్తున వీధుల గుండా ర్యాలీ తీసి బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభివృద్ధి ఫలాలే మళ్లీ అధికారంలోకి తెస్తాయని, మర్రి జనార్దన్ రెడ్డికి గతంలో వచ్చిన మెజార్టీ కంటే అత్యధికంగా మెజార్టీ తేవడం కోసం పార్టీ నాయకులు , యువకులు అందరూ ఉత్సాహంగా ఉన్నారని అన్నారు. మెజార్టీ తేవడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సమద్ భాష , వైస్ చైర్మన్ వెంకటరెడ్డి , బీఆర్ఎస్ నాయకులు గడ్డం మాషన్న యారా కృష్ణయ్య, అనుపటి శ్రీనివాసులు , బాల వెంకటయ్య , చింత సత్తి మల్లేష్ , వివి ధ గ్రామాల సర్పంచులు పార్టీ యువకులు మల్లేష్ , ఎర్రోళ్ల రాజు , పర శు రాములు , పరమేష్ , భాస్కర్ , భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

వంగూరు : అచ్చంపేట నియోజకవర్గం లోని గువ్వల బాలరాజుకు బీఆర్ఎస్ బీ-ఫామ్ ఇవ్వడంతో ఆదివారం వంగూరు మండల బీఆర్ఎస్ నాయకులు పటాకులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ మూడవసారి ముచ్చటగా గువ్వల బాలరాజుకు బీఫామ్ ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉందని, హైట్రిక్ సాధించుటకు బీఆర్ఎస్ శ్రేణులు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కష్టపడి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని తెలిపారు. ఇంత వరకే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో పాటు, మరిన్ని పథకాలు పెంచడం రైతుబంధు కళ్యాణ లక్ష్మి వృద్ధాప్య పింఛన్లు , విడో పింఛన్ ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో పథకాలు ఉన్నాయని, ప్రజలు బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం చేసిన పథకాలను ఒకసారి గుర్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



చెక్‌పోస్ట్‌లను పరిశీలించిన ఎస్పీ



జోగులాంబ గద్వాల : నూతనంగా జిల్లా ఎస్పీగా బాధ్యతలను స్వీకరించిన ఎస్పీ రితిరాజ్ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళిలో బాగంగా ఏర్పాటు చేసిన కర్ణాటక బోర్డర్ చెక్ పోస్టులను బల్గెర, నందిన్నే చెక్ పోస్టులను ఆదివారం డీఎస్పీ పీ. వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. అయా చెక్ పోస్టలలో ఇప్పటివరకు సీజ్ చేసిన నగదు, లిక్కర్, తదితర గోల్డ్, వస్తువుల వివరాలను గట్టు ,కేటీదొడ్డి ఎస్సైలు నందికర్, వెంకటేష్‌లు ఎస్పీకి వివరించారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రంలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీలు నిర్వహించాలని సూచించారు. వాహనాల తనిఖీల సమయంలో వీడియో గ్రఫీ తీసుకోవాలని అన్నారు . ఆయా తనిఖీలలో రూ.50 వేలకు మించి పట్టుబడిన నగదును పంచనామా నిర్వహించి జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించాలని సూచించారు. చెక్ పోస్టలలో విధులు నిర్వర్తించే సిబ్బందికి అవసరమైన సదుపాయాలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ సీఐ శ్రీనివాస్ , ఎక్సైజ్ సీఐలు బానోత్ పటేల్, ఎం. డీ . ఖలీద్, ఎస్సై మోగులప్ప, పోలీస్ , ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రగతే తమ పాశుపతాస్త్రం

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతిరెడ్డి

ధరూర్ : ప్రగతే తమ పాశుపతాస్త్రం అని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతిరెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని భీంపురం, ఎములోనిపల్లి, గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బల పర్చిన అభ్యర్థి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి బండ జ్యోతి ఆయా గ్రామాల్లో పర్యటించి ప్రచారం చేశారు. ముందుగా ఎమ్మెల్యే సతీ మణి బండ్ల జ్యోతి చింత రేవుల ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్ర త్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారం భించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరిగి తెలంగాణ రాష్ట్ర ంలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై వివరించారు. ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని మరొక్కసారి ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ తొమ్మిదేళ్లలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందు తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఎలా ంటి మధ్యవర్తి లేకుండా పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక నిధులు కేటా యించి గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని పేర్కొ న్నారు. సీసీరోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలి పారు. రైతులకు రైతు బంధు, రైతు బీమా , 24 గంటల కరెంటుతో పాటు రైతుల శ్రేయస్సుకు అహర్నిశలు శ్రమి స్తున్నట్లు పేర్కొన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో సీఎం కేసీఆర్ సమక్షంలో తీర్మానం చేయించి ఢిల్లీకి పంపించినట్లు వివరించారు. నవంబర్ 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ని గద్వాల ఎమ్మెల్యేని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర రెడ్డి,



వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డీ.ఆర్ విజయ్,రైతు బంధు సమితి మండల అధ్యక్షులు ఈశ్వరయ్య,సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు రఘువరన్ రెడ్డి, స్థానిక సర్పంచులు, పద్మా రామాంజనేయులు, రామకృష్ణ, ఎంపీటీసీ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సర్వారెడ్డి, భీమ్ రెడ్డి, డీ.ఆర్ శ్రీధర్, ప్రభాకర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, విజయరెడ్డి, రామ్‌రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, మునేష్ మారోజు, ఆనంద్ రెడ్డి, భగీరథ వంశీ, ఈశ్వర్, మహిళా నాయకురాలు రాధా,రాధమ్మ, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు సం గీత, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు చిట్టెం పురుషోత్తం రెడ్డి, ప్రధా న కార్యదర్శి సంజీవ్, ఉపాధ్యక్షులు జాంపల్లి భరత సింహారెడ్డి, కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధే లక్ష్యం ..

- ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయిసాకేత్‌రెడ్డి

గట్టు : గ్రామాల అభివృద్ధే లక్ష్యం అని ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఇంటింటికీ కృష్ణన్న ప్రచారంలో భాగంగా మండలంలోని చాగదోన గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఇంటింటికీ కృష్ణన్న ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు మాట్లాడుతూ అన్ని విధాలుగా గ్రామాభివృద్ధికి కృషి చేయడం జరిగిందని, మరింత అభివృద్ధి కోసం మరొక్కసారి నాన్నకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ జె.విజయ్ పీఏసీఎస్ చైర్మన్ క్యామ వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఇంజమ్మ ఎంపీటీసీ మౌనిక, గట్టు మండల సర్పంచులు, ఎంపీటీసీలు, సింగల్ విండో డైరెక్టర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు, రామ్ బజారి, నవీన్ రెడ్డి, బల్గేరా రామకృష్ణ నాయుడు, వెంకటేష్ గౌడ, ఎండీ బాబు, ముని చంద్ర గౌడ్, శంకరప్ప, బుడ్డప్ప, సుదర్శన్, మొండి భాస్కర్, పరమేశ్వర, స్వామి, శివప్ప, నరసింహులు, వీరేష్ స్వామి, మధు, హరికృష్ణ, గోవిందు, ప్రాణేష్, కిరణ్,సిద్దు, తిమ్మప్ప, పలు మండలల యూత్ అధ్యక్షులు సంతోష్ , ప్రవీణ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆనంద్ కార్యకర్తలు, మహిళలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన కాంగ్రెస్ సంబురాలు

ధరూర్ : జయహో జెడ్పీ చైర్మన్..జయహో కాంగ్రెస్ అంటూ కాంగ్రెస్ నాయకుల సంబురాలు అంబరాన్నంటాయి. జోగుళాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థిగా జెడ్పీ చైర్ పర్సన్ సరితకు కాంగ్రెస్ అధిష్టానం టికెట్ కేటాయించడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. గద్వాల్ పట్టణం, ధరూర్, మల్దకల్, గట్టు, కేటీదొడ్డి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో పటాకులు కాల్చి మిఠాయి పంచిపెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బండ్ల చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ గద్వాలలో ఏళ్లుగా కుటుంబ పాలన కొనసాగడంతో అభివృద్ధి నోచుకోలేదని, బంగ్లాల పాలనలో బంధీ అయిన గద్వాల విముక్తి పొందాలంటే ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీలు చైతన్య వంతులు కావాలన్నారు. బీసీ బిడ్డగా... బహుజన వాదిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరిత నడిగడ్డలో మార్పు కోసం ప్రయత్నిస్తున్నారని, మార్పు చేస్తేనే అభివృద్ధి సాధ్యం అని అన్నారు. ఎల్లప్పుడు ప్రజాక్షేత్రంలోని ఉంటూ పార్టీ అండతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని పేర్కొన్నారు. గద్వాల్ ప్రజలకు ఏ ఆపద వచ్చిన ,24 గంటలు అందుబాటులో ఉండి ఆదుకుంటామన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం తీవ్రంగా కష్టపడుతున్న వారిని గుర్తించిన టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఎంతో నమ్మకంతో జెడ్పీ చైర్ పర్సన్ పై నమ్మకం పెట్టారన్నారు. జెడ్పీ చైర్ పర్సన్ సరిత గెలుపు కోసం ప్రజలు కృషి చేయాలని కార్యకర్తలు అండగా ఉంటారని అన్నారు.

ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా..

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి , జెడ్పీ చైర్ పర్సన్ సరిత అన్నారు. ఆదివారం తిరగబడదాం తరిమికోడదాం కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథ కాలు ఎన్నికల ప్రచారంలో భాగంగా గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్ పర్సన్ సరిత ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. గ్రామంలో పర్యటించి గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిరుపేద ప్రజలకు అండగా ఉంటుందని, బీఆర్ఎస్, బీజేపీలు ధనవంతులను మరింత ధనవంతులను చేస్తుందని అన్నారు. సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందజేసి, ఓట్లు వేసిన పేదలకు అన్యాయం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2లక్షల రుణా మాఫీ, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, విద్యా వికాసం, ఆరోగ్య శ్రీ రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలను అందించే విధంగా పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా.. మీ బిడ్డగా మీ ముందుకు వచ్చిన ఆశీర్వదించి.. అసెంబ్లీకి పంపాలని కోరారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేసేం దుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, అమరావాయి కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ కద్రెన్న, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ దానమ్మ, కాద్రన్న, గోవింద్, తిప్పన్న, ఈశ్వర్, గోపన్న, ధరూర్ ఉప సర్పంచ్ సవారన్న, తిమ్మరెడ్డి, బోయ శ్రీను, దేవన్న, నాగన్న, వెంకటేష్, కపత్రాల వెంకట్రాములు,ఆనంద్ గౌడ్, సత్యరెడ్డి, కృష్ణమూర్తి



తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థికి సన్మానం..

గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా సరితమ్మను ప్రకటించిన సందర్భంగా ఆదివారం రమ్య ఇండస్ట్రియల్ యజమాని బండ్ల రాజశేఖరరెడ్డి నివాసంలో సరితమ్మకు శుభాకాంక్షలు తెలిపి శాలువా పుష్పగుచ్ఛాం ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

గట్టు : మండలంలోని గోర్లఖాన్‌దొడ్డి, ఆరగిద్ద గ్రామాలకు చెందిన 100 బీఆర్ఎస్ , బీజేపీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గురుస్వామి, బసన్న, శ్రీనునాయక్, తిమ్మప్ప, శివన్న, ఆంజనేయులు, రాముడు, గోవింద్, తదితరులు న్నారు. కేటి దొడ్డి మండలంకేటీ దొడ్డి గ్రామం, యార్సన్ దొడ్డి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో కి 30 మంది చేరారు. కార్యక్రమంలో వీరెస్, రంగాపురం వీరన్న, తిక్క వీరన్న, రమేష్, వీరన్న, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని కలిసిన నాయకులు

గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సరితను అధికారికంగా టీపీసీసీ ప్రకటన చేసిన సంద ర్భంగా డీసీసీ ఉపాధ్యక్షులు మాచర్ల వరలక్ష్మి వెంకటస్వామి జెడ్పీచైర్‌పర్సన్ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండ్ల లక్ష్మీదేవి, చంద్రశేఖర్ రెడ్డి, గౌస్ పాల్గొన్నారు.









బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

బిజినేపల్లి : మండలంలోని కారుకొండ గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న మిద్దె మహేష్ కుటుంబానికి ఆదివారం బాధిత కుటుంబానికి కారుకొండగ్రామంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూచుకుల సువాసన రెడ్డి వారి కుటుంబానికి రూ.5000 ల ఆర్థిక సహాయం చేశారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అలాగే మండలంలోఈటికల బిమమ్మ(యాదవ) ఆదివారం అనారోగ్యంతో మరణించడం జరిగింది నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి (మండల రైతు సమితి అధ్యక్షులు) పరామర్శించారు. రూ. 5000లు ఆర్థిక సహాయం చేశారు. వారి ఆత్మకి శాంతి చేకూరాలని కోరారు.

ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ పెద్దలు డీసీసీ. కార్యదర్శి నెల్లికంటి గోపాల్ రెడ్డి . ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్.. మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎంఏ. అజీజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కత్తి ఈశ్వర్. మిద్దె నిరంజన్. వార్డ్ మెంబర్ చిర్ణం శివ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం ..



కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలంలోని బోయలపల్లి గ్రామానికి చెందిన బొల్లి ఆశన్న గత కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఆదివారం వారి దశదిన కార్యక్రమం ఉండడంతో ఈ కార్యక్రమం నిర్వహించుకునేందుకు . మాజీ మంత్రి జూపల్లిప్రధాన అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్ బాధిత కుటుంబానికి రూ.14000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి అధైర్య పడద్దని ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని కల్పించారు. బొల్లి ఆశన్న మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి



పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సబార్డినేటర్ (ఓఎస్) గా విధులు నిర్వహిస్తున్న కృష్ణయ్య ఉదయం గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలిసిన గతంలోతహసీల్దార్ కార్యాలయంలో మృతునితో పాటు పనిచేసిన జూనియర్ అసిస్టెంట్ మల్లేష్ నాయుడు తదితరులు బాధితుని ఇంటికి వెళ్లి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కృష్ణయ్య స్వగ్రామం పెద్దకొత్తపల్లి మండలం కేంద్రంలోని మారేడు మాన్ దీన్నే గ్రామం . కృష్ణయ్య 2003 సంవత్సరంలో వీఆర్ఏ గా నియామకమై దాదాపు 20 సంవత్సరాలు మారెడమాన్ దీన్నే గ్రామంలో గ్రామ సహాయకునిగా విధులు నిర్వహిస్తూ వచ్చిన జీతంతో కుటుంబాన్ని పోషించేవాడు. ఇటీవల వీఆర్ఏల సమ్మె ఉద్యమంలో చురుకుగా పాల్గొని తమ కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వహించాడని అన్నారు. ఇటీవల ప్రభుత్వం వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సెప్టెంబర్ నెలలో ఇచ్చిన ప్రమోషన్లలో భాగంగా మారేడుమాన్ దీన్నే గ్రామ వీఆర్ఏ అయినా కృష్ణయ్యకు పెద్దకొత్తపల్లి మండలం తహసీల్దార్ ఆఫీస్లోసబార్డినేట్(ఓఎస్) గా ప్రమోట్ చేయడం జరిగిందని, ప్రమోషన్ వచ్చిన ప్పటికీ గత రెండు నెలల నుంచి జీతాలు రాక కుటుంబాన్ని పోషించే యోచనలో ఇబ్బంది పడుతూ జీతాలు వస్తాయో రావో అని బెంగ తో ఉదయం తన గ్రామంలో గుండెపోటుతో మరణించడం జరిగిందని అన్నారు. కృష్ణయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

బీజేపీలో చేరిక..



గట్టు : మండలంలోని మాచర్ల గ్రామానికి చెందిన జీ. సురేష్, జీ. రమేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ బంగ్లాలో వారిని ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎల్ల వేళల మీకు తోడు ఉంటానని భరోసా ఇచ్చారు. బీజేపీలో చేరిన వారిలో ఎం శంకర్, కే. కృష్ణ , జి. దేవేంద్రప్ప, టీ. గోవిందు, ఎం.కృష్ణ , డీ. నాగేష్ ,ఉప్పలపాటి శేఖర్ ఉప్పల పాటి ఆంజనేయులు, కురువ కిష్టప్ప తదితరులు ఉన్నారు.

అక్రమంగా మట్టి తరలింపు..

ధరూర్ : కేటిదొడ్డి మండలం వెంకటాపురం లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించిన గుట్ట నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తొవ్వకాలు కొనసాగిస్తున్నారు. పాతపాలెంకు ట్రాక్టర్ల ద్వారా మట్టిని అక్రమంగా తరలిస్తున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.



అనుచిత పోస్టులు చేస్తే చర్యలు తప్పవు

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేటటౌన్ : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నారాయ ణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యాలు, దుష్ప్రచారం ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ యోగేష్‌గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. రాజకీ యంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్య మాలలో షేర్‌చేసిన వారిపై చర్యలు తప్పవని ఎస్పీ పేర్కొన్నారు.

ఇద్దరి అక్రిడిటేషన్లు రద్దు : కలెక్టర్



నారాయణపేటటౌన్ : ఉద్యోగులను బ్లాక్ మెయిల్ చేస్తూ తప్పుడు వార్తలు ప్రసారం చేసిన ఇద్దరు జర్నలిస్టుల అక్రిడిటేషన్ రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేటజిల్లా మద్దూర్ మం డలం జనంసాక్షి పత్రికలో పనిచేస్తూ అక్రిడిటేషన్ పొందిన ఎస్. వెంకటయ్య వీ 5 టీవీలో పనిచేస్తూ అంగన్ వాడిలను బ్లాక్ మెయిల్ చేస్తూ వార్తలు ప్రసారం చేస్తున్నరనే ఫిర్యాదు మేరకు విచారించి అక్రిడిటేషన్ కార్డు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే టీవీ5 ఛానల్‌కు పని చేస్తున్న రవిని కూడా అధికారులు సిబ్బంది పైబ్లాక్ మెయిల్ చేస్తూ ప్రసారం చేసిన వార్తలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఇద్దరి అక్రిడిటేషన్ కార్డులు రద్దు చేస్తున్నట్లుతెలిపారు. జర్నలిస్టులు వారి సంస్థ ద్వారా పొందిన అక్రిడిటేషన్ కార్డుతో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలని సమస్య లుంటే బయటపెట్టాలని బ్లాక్ మెయిల్ చేయడం తగదని అన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

- తనిఖీల్లో రూ. 1,50,000 వేలు సీజ్



నారాయణపేటటౌన్ : ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎలాంటి ఆధారాలు లేకుండా రూ. 50 వేల కంటే ఎక్కువగా నగదును ఉన్నచో సీజ్ చేస్తున్నట్లు సీఐ రవిబాబు తెలిపారు. ఆదివారం నారాయణపేట మండలంలోని జలాల్ పూర్ చెక్ పోస్ట్ వద్ద సీఐ , ఎస్సై విజయ్ కుమార్‌ల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సమయంలో కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా నుంచి నారాయణపేటకు వస్తున్న విజయేందర్ అనే వ్యక్తి కారులో రూ.1,50,000లు ఉన్నందున వాటికి తగిన రసీదు, ఎలాంటి పత్రాలు లేకపోవడంతో సీజ్ చేసి గ్రీవెన్స్ కమిటీ ముందు హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున చెక్‌పోస్ట్‌ల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా రూ.50 వేల కంటే ఎక్కువ తీసుకెళ్లరాదని, ఒకవేళ తీసుకెళ్తే వాటికి సంబంధించిన రసీదు లేక తగిన పత్రాలు ఉండాలని, లేనిచో సీజ్ చేయనున్నట్లు తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి అక్రమ డబ్బు, మద్యం, బంగారం, తదితర విలువైన వస్తువులు రవాణా చేయరాదని, అలా చేస్తే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలంతా పోలీసువారికి సహకరించాలని సీఐ కోరారు.

ఏకగ్రీవంగా మండల కమిటీలు ఎన్నిక



నారాయణపేటటౌన్ :నారాయణపేట మండలం బోయిన్ పల్లి గ్రామంలో ఆదివారం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభలు నిర్వహించారు. ఈ సభలకు అధ్యక్ష లు బీ నారాయణ, పీ.హాజీమలంగ్ వ్యవహరించారు. ప్రారంభ ఉపన్యాశకులుగా సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కాశీనాథ్,అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా అధ్యక్షులు సలీం మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతులు వ్యవసాయ కూలీల సమస్యలు దయనీయంగా మారాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి రైతు, కూలీలు కొనలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ సిఫారసులకు అనుగుణంగా మద్దతు ధరలు కేటాయించి గ్యారెంటీ చట్టం చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కూలీలకు రూ. 600లు చెల్లించాలన్నారు. సమగ్ర వ్యవ సాయ కూలీ చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎంఎస్) అధ్యక్షులుగా బీ. నారాయణ, ప్రధాన కార్యదర్శిగా అంగడి బాలకృష్ణతో పాటు 15 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) మండల అధ్యక్షులుగా హాజీ మలాంగ్, ప్రధాన కార్యదర్శి వై. సాయిలుతోపాటు 15 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శిగా బీ.యాదగిరి, అధ్యక్షులుగా భగవంతు, పీఓడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా విజయలక్ష్మి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షకార్యదర్శులు కిరణ్, నరసింహ, బోయిన్ పల్లి రాము , ప్రశాంత్, వెంకట్రాములు, ఏ. రాములు, సుభాష్‌లతోపాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి 100 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.


చిరుతపులిని తరలించిన అధికారులు



మరికల్ : మండలంలోని రాకొండ గ్రామంలో గతకొంతకాలంగా రాకొండ, మరికల్ మండలం గ్రామస్తులు చేస్తున్న విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకొని ఆదివారం అటవీశాఖ రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ అనుమతితో మొన్న రాత్రి చిరుత పులిని కేజ్ ద్వారా పట్టుకోవడం కోసం ఏర్పాట్లు చేసింది. కేజ్ ఏర్పాటు చేసిన 48 గంటల్లో చిరుత పులిని బంధించడం జరిగింది. ఈ చిరుత పులి ఈ సంవత్సరం జనవరి నుంచి ఇక్కడ సంచరి స్తున్న ఆనవాళ్లు ఉన్నప్పటికీ రెండు నెలలుగా దీని సంచారం వారానికి ఒక వేట చొప్పున కొనసాగుతుండడంతో గ్రామస్తుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకొని అటవీశాఖ చిరుతపులిని పట్టుకొని సురక్షిత అటవీ ప్రాంతానికి తరలించింది. ఈ కార్యక్రమంలో సహకరించిన గ్రామస్తులకు, సిబ్బందికి అటవీశాఖ అధికారులుకృతజ్ఞతలు తెలిపింది. భవిష్యత్తులో ఎక్కడైనా వన్యప్రాణి సంచారం జరిగినప్పుడు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయకుండా అటవీశాఖకు సమాచారం అందించినట్లయితే తగు చర్యలు చేపట్టి వన్యప్రాణులకు ఎటువంటి హాని జరగకుండా ఉండడానికి అటవీశాఖ సమాయత్తమై ఉన్నదని నారాయణ పేట జిల్లా అటవీ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు వన్యప్రాణి చట్టం 1972 ప్రకారం చర్యలు ఉంటాయని, వన్యప్రాణుల పట్ల దయతోనూ, అత్యంత జాగ్రత్తతతో ప్రవర్తించాలని విజ్ఞప్తి చేశారు.

కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి

- పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సలీం



నారాయణపేటటౌన్ : కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సలీం ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తా అని నిరుద్యోగులను మోసం చేశా రని, వారి చావుకు కారణం రాష్ట్ర ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఇప్పుడు కొత్తగా ఎన్నికల్లో గెలవడానికి మహిళలకు సౌభాగ్య లక్ష్మి పేరిట 3 వేలు పింఛన్ ఇస్తామని మోసపూరిత మాటలు పలుకు తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 9 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలే దన్నారు. రేషన్ కార్డు ఉన్న వారందరికీ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.15 లక్షలు అమలు చేస్తానని మరొకసారి ప్రజలను మోసపూరిత మాటలతో నమ్మిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు బీఆర్ఎస్ మాటలు నమ్మి మోసపోకూడదని సూచించారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

యువతకు మార్గనిర్దేశకులు ఏపీజే అబ్దుల్ కలాం

- జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి



నవ తెలంగాణ - కందనూలు

భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం జయంతిని పురస్క రించుకుని ఆదివారం నాగర్‌కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ క్షిపణి రంగంలో భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప శాస్త్రవేత్త, రాష్ట్రపతిగా దేశానికి మహెూన్నతమైన సేవలందించారని అన్నారు. ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రజ్ఞుడు, విద్యార్థులు,నేటి తరం యువత ఆయన స్ఫూర్తితో శాస్త్ర సాంకేతిక రంగాల్లో సత్తా చాటాలని యువతరానికి ఆయన సూచించారు. మిస్సైల్ మ్యాన్‌గా దేశ చరిత్రను ప్రపంచానికి చాటిన వ్యక్తి, మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవలను ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, ఎస్ పి సి కార్యదర్శి ప్రసాద్ గౌడ్, సైన్స్ ఉపాధ్యాయులు సురేష్ బాబు, తిరుపతయ్య, గోపాల్ రెడ్డి, రాజశేఖర్, వెంకటయ్య, శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగస్తుల సంఘ భవనం రాధాకృష్ణ భవన్‌లో..

భారత పదకొండవ రాష్ట్రపతి కీర్తిశేషులు ఏపీజే అబ్దుల్ కలాం జయంతినిజిల్లా అధ్యక్షుడు జె. రామచంద్రా రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ ఏపీజే అబ్దుల్ కలాం 931 అక్టోబర్ 15న తమిళ నాడు లోని రామేశ్వరంలో పేద కుటుంబంలో జన్మించి నారని చిన్నతనంలో పేపర్ బాయ్‌గా కూడా పనిచేస్తూ తన విద్యాభ్యాసాన్ని కొనసాగించి అకుంఠిత దీక్షతో, కఠోర శ్రమతో తన విద్యాభ్యాసాన్ని కొనసాగించారని అన్నారు. నిరంతరంగా అన్ని గ్రంథాలను చదవడంతో పాటు అత్యంత ప్రతిభా పాటవాలతో డీ ఆర్ డీ ఓ లో,ఇస్రోలో పనిచేసి భారత దేశాన్ని అంతరిక్షంలోకి సాటిలైట్సు పంపగలిగే సామర్థ్యం ఉన్న దేశాల్లో చేర్చగలిగారని, అగ్ని పృథ్వి లాంటి క్షిపణుల తయారు చేయడంలో కీలకపాత్ర వహించి మిస్సైల్ మెన్ గా ప్రసిద్ధిగాంచి తద్వారా దేశ భద్రతకు అవసరమైన క్షిపణి వ్యవస్థ ను సృష్టించిన వ్యక్తి అని , కలలు కనండి వాటిని నిజం చేసుకోండి అని యువతకు స్ఫూర్తిదాయక సందేశాన్ని ఇచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి, మహనీయుడు అని పేర్కొన్నారు . వారికి పిల్లల మీద గల ప్రే మను, వారు పిల్లలకు అందించినటువంటి ప్రోత్సాహాన్ని గుర్తించి చాలా దేశాలు వారి పుట్టినరోజును ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా నిర్వహిస్తున్నాయని అన్నారు. అది భారత పౌరులందరికీ గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో , కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్,కోశాధికారి వెంకటశెట్టి,మండల అధ్యక్షులు బుసి రెడ్డి సుధాకర్ రెడ్డి,కార్యదర్శి యుగంధర్ రెడ్డి, భగవంతు రెడ్డి,పాండు రంగయ్య , వేణుగోపాల్, సింహా రెడ్డి, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండలానికి చేరిన మందకృష్ణ మహాపాదయాత్ర

నవతెలంగాణ - ఊరుకొండ



ఎస్సీ వర్గీకరణను లక్ష్యంగా పెట్టుకొని అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తలపెట్టిన విస్వరూప మహా పాదయాత్ర ఆదివారం రాత్రి నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలానికి చేరు కుంది. ఊరుకొండ మండలంలోని మాదారం గ్రామం గుండా గుడి గాని పల్లి గ్రామానికి చేరు కుంది. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ఎమ్మార్పీఎస్ నాయ కులు సంఘీభావం తెలిపి బ్రహ్మరథం పట్టారు. గుడి గాని పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ రజిత కృష్ణయ్య, టైగర్ జంగయ్య మాదిగ, వీరస్వామి మాదిగ, రాజు మాదిగ, రాధాకృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఆయ నకు ఘన స్వాగతం పలికి పూలమాలలు, శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని.. ఎమ్మార్పీఎస్ ఉద్యమాలను ఆపేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజ్‌ల మండల కమిటీ ఎన్నిక

నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం ముదిరాజ్ మండల కమిటీని మండల కేంద్రంలో గ్రామ కమిటీల అధ్వర్యంలో ముదిరాజ్ నాయకులు ఆదివారం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కావాలి మొగులప్ప , ఉపాధ్యక్షులు గా నర్సింహులు(జల్లప్ప) బొడ్డు, బోయిని రవి, సాయి కిరణ్, అంతరం శ్రీనివాస్, సాయి కుమార్, ప్రధాన కార్యదర్శులుగా నీలి వెంకట్రాములు, ఇండ్ల మాణిక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాబోయే రోజుల్లో ముదిరాజ్‌లను, రాజకీయంగా, సామాజికంగా ఎదిగేందుకు అందరం కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో ముదిరాజ్‌ల జనాభా అధికంగా ఉన్న కూడా పథకాలు అందడం లేదని, కేవలం ముదిరాజులను ఓటు బ్యాంక్‌గా చూస్తున్నారే గాని, రాజకీయపరంగా ఏ పార్టీ సహకరించడం లేదని, నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు వాపోయారు. ఇప్పటి నుంచి అలా కొనసాగదని తెలిపారు. ముదిరాజులు సంఘటితంగా పోరాడాలని, రాబోవు ఎన్నికలలో మనం ముందు వరుసలో ఉండి ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరిక

వతెలంగాణ - తిమ్మాజీపేట



మండలంలోని కోడుపర్తి గోరిట తిమ్మాజీపేట హనుమన్ తండా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లు పార్టీ సీనియర్ నాయకులు , కార్యకర్తలు వారి పార్టీలకు రాజీనామా చేసి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి వెంటే మేము అంటూ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా నాగర్ కర్నూల్ నియోకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, మేము కూడా అభివృద్ధిలో భాగం అవుతామని వారు వచ్చారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సహకారంతో తమ గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుంటామని పార్టీలో చేరిన వారు తెలిపారు. ముఖ్యంగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తిమ్మాజీపేట స్వంత మండలం అని ఆయన అధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు. ఇన్ని రోజులు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలు నమ్మి మోసపోయామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.90వేల నగదు సీజ్



క్రిష్ణా : రాష్ట్ర సరిహద్దులో ఉన్న కృష్ణ చెక్‌పోస్ట్ వద్ద కృష్ణా పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా వాహనాల తనిఖీ నిర్వహించి రూ.90 వేల నగదును సీజ్ చేసినట్లు క్రిష్ణా ఎస్సై విజయభాస్కర్ తెలిపారు. ఆదివారం రాష్ట్రంలో ఎన్నికలకోడ్ అమలులో బాగంగా వాహనాలతనిఖీ చేస్తుండగా సైదాపూర్ నుంచి రాయిచూర్ కు వెళ్లే రమేష్ కారులో రూ. 90 వేల నగదును గుర్తించారు. తగిన రసీదు లేకపోవడంతో సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

దాబాలపై దాడులు..



క్రిష్ణా : మండలంలోని దాబాల్లో కృష్ణా పోలీసులు, ఎస్ఎస్టి బృందం ఆదివారం దాడులు నిర్వహించారు. పోలీసులు, స్టాటిటిక్స్ సర్వే లైన్స్ టీం కలిసి దాబాలపై దాడులు నిర్వహించగా ఆర్యన్ దాబాలో రూ.4 వేల విలువగల మద్యాన్ని పట్టుకొని సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రూ. 50వేల కంటే ఎక్కువ అమౌంట్ తీసుకెళ్తే వాటికి సంబంధించిన వివరాలు తప్పకుండా ఉండాలని, లేనిచో డబ్బులను సీజ్ చేయనున్నట్లు తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి మద్యం సరఫరా చేస్తే చట్టప్రకారంచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

హస్తం గూటికి..బైరాపూర్ బీఆర్ఎస్ నేతలు



వెల్దండ : మండలంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు హస్తం గుటికి చేరుతున్నారు. ఆదివారం మండలంలోని బైరాపూర్ గ్రామ బీఆర్ఎస్ , బీజేపీ పార్టీల నేతలు సీడబ్ల్యుసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచందర్ రెడ్డి , కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ అయిన రాష్ట్ర ఆవిర్భావానికి అన్ని విధాలుగా ముందుండి నడిపించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పాలనలో సబండ వర్గాల అభ్యున్నతి జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో కల్వకుర్తి తో పాటు రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తప్పనిసరిగా అధికారంలోకి వస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తీసుకు వచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలతో పేద ప్రజలకు లబ్ధి చేకురనుందన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీపై ఎంతో విశ్వాసంతో ఉన్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, సింగిల్ విండో వైస్ చైర్మన్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు సంజీవ్ యాదవ్ , సీనియర్ నాయకులు జక్కుల జంగయ్య యాదవ్, ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, పుల్లయ్య, శ్రీనివాస్ యాదవ్, రాజు యాదవ్ , వెంకటేష్ యాదవ్, శ్రీశైలం , శ్రీను యాదవ్ తదితులున్నారు.



కాంగ్రెస్‌లో చేరిన తండావాసులు..

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం కంసాన్ పల్లి తండా, తిప్పాపూర్ తండాలలో బీఆర్ఎస్ పార్టీని వీడి ఆదివారం కాంగ్రెస్ లోకి చేరిన వారికి డాక్టర్ వంశీకృష్ణ మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు సమక్షంలో సాధారణంగా పార్టీ కండు వా కప్పి ఆహ్వానించారు. గువ్వల బాలరాజు అధికారంలో ఉన్నా సమయం లో వారి వ్యవహార శైలీ నచ్చక ఆత్మగౌరవం తాకట్టు పెట్టిన ఫాంహౌస్ బాలరాజు నిన్నూ, పోలకంపాడు సాగనంపుతం. స్థానికుడునీ గెలిపించాలి అనీ కార్యకర్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, జెడ్పీటీసీ అనంత ప్రతాపరెడ్డి, ఎంపీపీ అరుణ నరసింహ రెడ్డి, ఎంపీటీసీ అనురాధ రఘుపతి రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రామ్ దాస్, కంసాన్పల్లి తండా గ్రామ నాయకులు లక్ష్మణ్, మోహన్, రాజు, రవీందర్, సర్పంచి లక్ష్మీనారాయణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేనయ్య ప్రధాన కార్యదర్శి రాత్లావత్ కృష్ణ, యూత్ అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేష్, శేఖర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్, సీనియర్ నాయకులు నరసింహారావు, రామకృష్ణ వెంకట్ రెడ్డి, రమేష్ రెడ్డి , గోవర్ధన్ రెడ్డి,శేఖర్ రెడ్డి,బోజ్జ వెంకటేష్, కుర్మయ్య గ్రామ సీనియర్, యూత్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గాదేవి విగ్రహ ఊరేగింపు

ఊట్కూర్ : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం మండలంలోని బిజ్వార్‌లో త్రిశక్తి పీఠాధిపతి ఆదిత్య పరాశ్రీ ఆధ్వర్యంలో దుర్గాదేవి విగ్రహ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారిని పడమటి ఆంజనేయ స్వామి దేవస్థానం నుంచి శ్రీ అంబాత్రేయ క్షేత్రం వరకు బైండ్లవారి ఆటపాటలతో, బ్యాండు, భజంత్రీలతో భక్తులు అమ్మవారిని ఊరేగించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మహేష్‌గౌడ్ ,డోరోళ్ల కృష్ణయ్యతో పాటు భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

